
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




శ్రద్ధాంజలి
మా పెద్దలు, సీనియర్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ హరి కుమార్ గారి సతీమణి, సేవాతత్పరాలు శ్రీమతి పిన్నిక శారద యాదవ్ గారి మరణం బాధకరం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ. శ్రీ హరి కుమార్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ..
కీ॥శే॥శ్రీమతి పిన్నిక శారద గారు
రోండి కృష్ణ
జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, కృష్ణా



సంపుటి : 23 | సంచిక : 223 | ది. 9-11-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# యాదగిరిగుట్టగా మారనున్న యాదాద్రి పేరు

● టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డ్ - సమీక్షలో సీఎం ఆదేశాలు ● యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● ఆలయ అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్ష ● టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం యాదగిరిగుట్టగా మారనున్న యాదాద్రి





**యాదాద్రి/హైదరాబాద్,నవంబర్ 8 (వార్తాప్రభ) :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతంలో ఇవాళ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న ముఖ్యమంత్రికి, మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట హెలిప్యాడ్ నుంచి ప్రెసిడెన్షియల్ సూట్‌రూమ్‌కి వెళ్లిన సీఎం, విష్ణు పుష్కరిణి వద్ద నమస్కారం చేసుకున్నారు. నీళ్లను తలపై చల్లుకుని, అక్కడ నుంచి సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయానికి చేరుకున్నారు. సీఎంకు అర్చకులు వేదాశీర్వచనం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సంగెం నుంచి మూసీ నది పునరుజ్జీవన సంకల్ప పాదయాత్ర : యాదగిరిగుట్ట ఆలయ ప్రాంగణంలో అఖండ దీపారాధనను ముందుగా దర్శించుకున్నారు. దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల, పొన్నం, కొండా సురేఖ ఉన్నారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డ్ : యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సమావేశంలో సీఎం అధికారులకు స్పష్టం చేశారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని.. ఇప్పుడు కూడా అలా ఏర్పాట్లు వీలైనంత వేగంగా చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనుల అంశం కూడా చర్చకు వచ్చింది. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని వారికి సూచించారు. **యాదాద్రి కాదు యాదగిరిగుట్ట :** ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్?ఉన్న భూ సేకరణను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులను అక్కడే ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని, వాటి కోసం వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్?తో రావాలని సూచించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని వైటీడీఏ అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత వలిగొండ మండలంలో మూసీ ప్రవహించే సంగెం బ్రిడ్జి వద్దకు ముఖ్యమంత్రి చేరుకుని మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.

# నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరు తున్నారు: కేటీఆర్

● 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి' అంటూ వచ్చిన వార్తను జత చేసిన కేటీఆర్..
● సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టే దమ్ముందా..? అని ప్రశ్న..
● మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..? అని కేటీఆర్ నిలదీత..



**హైదరాబాద్,నవంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అరెస్ట్ కోసం ఉవ్విళ్లూరు తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకిశాల ఘటనలో తనను టార్గెట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి..?' అంటూ వెలుగు పత్రికలో వచ్చిన వార్తను తన ట్వీట్‌లో జత చేశారు. తన అరెస్ట్ కోసం సీఎం వేచి చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. కానీ, సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్ చేయడానికి ప్రభుత్వానికి దమ్ముందా..? మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయడానికి దమ్ముందా..? ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ని తన ఈస్ట్ ఇండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసేయడానికి దమ్ముందా..? పై వాటిని చేసే దమ్ముందా..? లేదా..? చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓ ముఖ్యమంత్రి అయి ఉండి 'మేఘా'కు గులాంగిరీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు. **అరెస్ట్ లను ఖండిస్తున్నా: కేటీఆర్..** సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు చేస్తున్న మూసీ పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారని కేటీఆర్ మండి పడ్డారు. ఈ అరెస్ట్‌లను ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. ప్రజా పాలన అంటూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారి తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్‌లు, హౌస్ అరెస్ట్‌ల పేరుతో నిర్బంధానికి గురి చేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కుని ప్రభుత్వం కాల రాస్తోందన్నారు. ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలు వైఫల్యంపై నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. నిర్బంధం లోకి తీసుకున్న తమ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కేటీఆర్ చేశారు..

# చేనేత కార్మికులకు ప్రభుత్వం నిరంతర ప్రోత్సాహం

● ప్రతి ఒక్కరూ చేనేతను ఆదరించాలి.. ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**పుట్టపర్తి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** చేనేతకు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని చక్రవర్తి రోడ్డు వైపు లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఆప్కో షో రూమ్ ను పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి తో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లాఏర్పడిన తర్వాత ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తిలో మొట్టమొదటిసారిగా తొలి ఆప్కో షో రూమ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళేందుకు ఆప్కో నూతన షోరూంను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలనిమంత్రి పిలుపు నిచ్చారు. చేనేత రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో ఒడుగుదడుగులకు గురయ్యారని ప్రస్తుతం తమ ప్రభుత్వం చేనేతలకు అండగా ఉంటుందన్నారు. చేనేత వస్త్రాలకు మంచి మార్కెటింగ్ సదుపాయం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని గత 5 నెలలుగా ఆప్కోఅనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆప్కో షోరూమ్ మేనేజర్లకు విక్రయ అభివృద్ధిలో మెలకువలు నేర్పించుట గాను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఆప్కో సంస్థ ఈ సంవత్సరంలో అక్టోబర్ వరకు సుమారు రూ. 18 .36 కోట్లలో సాధారణ విక్రయాలను సాధించిందని గత సంవత్సరం కంటే రూ. 2 కోట్లు ఎక్కువగా అమ్మకాలు జరిగినట్లు మంత్రి తెలిపారు. అలాగే వివిధ సంక్షేమ శాఖలకు ఆప్కోద్వారా సరఫరా చేసిన వస్త్రాలు రూ.28.86 కోట్లు కాగా, గత సంవత్సరంతో పోలిస్తే ఇది కూడా రూ .12కోట్లు ఎక్కువగా ఉందని ఆప్కో అభివృద్ధికి ప్రభుత్వం వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలందరూ ముఖ్యంగా ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను విధిగా ధరించాలని మంత్రి కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ట్రేడింగ్ లో ఉన్న ఈ కామర్స్ ద్వారా చేనేత ఉత్పత్తుల వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వినియోగదారుల అభివృద్ధిలో అవసరాలను గుర్తించి యువత కూడా చేనేత ఉత్పత్తులనుఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఆప్కో ఈ మధ్యకాలంలో అనేక ఆధునిక ఉత్పత్తులను యువత అభిరుచుల మేరకు తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ధర్మవరం పట్టుచీరలు, పొందూరు ఖద్దరు, కలంకారీ చీరలు తదితర వస్త్రాలు దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రసిద్ధిగాంచినట్లు తెలిపారు. ఆప్కో షోరూమ్ల ద్వారా ఆన్లైన్ అమ్మకాలు కూడా అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో వ్యవసాయం తర్వాత ప్రసిద్ధి చెందినది చేనేత రంగమని చేనేత గొప్ప సంపదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చేనేతను ఆదరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వం చేనేత రంగానే నిర్వీర్యం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చేనేత వృత్తి దేశంలోనే వైవిధ్యాన్ని హస్తకళల నైపుణ్యాన్ని చాటుతుందని విదేశాల్లో కూడా మన జిల్లా నుండి రాష్ట్రం వరకు చేనేత వృత్తికారులు అనేక విధాలుగా సరికొత్త డిజైన్లతో వస్త్రాలను తయారు చేసి మన రాష్ట్రం కీర్తిని దశ దిశలా చాటుతున్నట్లు సింధూర రెడ్డి తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేతకు చేత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. పావనమూర్తి , జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, ఏడి రామకృష్ణ, డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ మధుబాబు, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# సూళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమ వితరణ

● రూ. 27 లక్షలతో ఫర్నిచర్ తో సహా రెండు తరగతి గదుల నిర్మాణం



**తిరుపతి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐమాప్) పరిశ్రమ వితరణతో సూళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన రెండు తరగతి గదులను (డెస్కులు, బెంచీలతో సహా) ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయిజో ఇవామి లాంఛనంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంకుమార్ కు అందచేశారు. ఈ కళాశాలలో విద్యావసతుల కొరతను గుర్తించిన పరిశ్రమ యాజమాన్యం, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 27 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన తరగతి గదులను నిర్మించి, అందులో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. నూతన వసతుల ఏర్పాటుతో కళాశాల ఆవరణ సరికొత్త శోభను సంతరించుకోగా, ఈ కార్యక్రమంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, ఐమాప్ ప్రతినిధులు, శ్రీసిటీ ఫౌండేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇవామి మాట్లాడుతూ, శ్రీసిటీ పరిసర ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక సదుపాయాలను మెరుగుపరచడానికి సహాయాన్ని అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఐమాప్ వితరణను ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ఆవిర్భావం నుంచి శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా స్థానిక పరిశ్రమల సహకారంతో పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి, మౌళిక వసతుల పెంపుకు పెద్దపీట వేస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొన్నారు. సదుపాయాల పెంపుతో విద్యార్థులు సంఖ్య, విద్యా ప్రమాణాలు మెరుగైనట్లు పేర్కొన్న ఆయన, తమ సహకారాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని చెప్పారు. కాగా, ఐమాప్ సంస్థ ఇప్పటివరకు తమ సీఎస్సార్ చర్యల్లో విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం 90 లక్షల రూపాయలు వెచ్చించింది. ఇది కాకుండా, శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కోసం అంబులెన్స్ ఏర్పాటు, తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కు మూడు డిజిటల్ తరగతి గదులు, స్టీల్ టెస్టింగ్ కోసం యూనివర్సల్ టెస్టింగ్ మిషన్ వితరణ, జిల్లా అగ్నిమాపక శాఖ వనరుల మెరుగుదలకు నిధులను ఖర్చు చేసింది.

# ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత సి.ఎం.రేవంత్ రెడ్డి దే..

● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి, గత అధికార పార్టీ అరాచకాలపై పోరాటం చేసి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా నాయకుడు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లోని గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో, మూసాపేట్ డివిజన్ లో మున్సిపల్ ఆఫీస్ వద్ద ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో,బాలాజీ నగర్ డివిజన్ లోని విజయ దుర్గ టిఫిన్ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో, ముస్కిపేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో, బేగంపేట డివిజన్ లోని శ్యామ్ లాల్ బిల్డింగ్స్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, పండ్లు, పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని, ఆయన పరిపాలనతో హైదరాబాద్ అభివృద్ధి ప్రగతి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ జమీర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, తూము సంతోష్ పటేల్, ఎన్ఎస్ యూఐ సునీల్ యాదవ్, చున్ను పాషా, ఐఎన్టియూసి అధ్యక్షులు నర్సింహా యాదవ్, కర్రెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు భారతమ్మ, మారుతీ, స్వరూప గౌడ్, జహంగీర్, కలికోట శంకర్, కలికోట బాలరాజు, పవన్, జిబిన్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు, రాకేష్, జహంగీర్, యాదగిరి, జాన్, దయానంద్, మోహన్, బబ్బులు, చంద్రకళ, జ్యోతి, లడ్డు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రద్ధాంజలి
కీ॥శే॥ శ్రీమతి పిన్నిక శారద గారు
సర్పంచ్, మంగళగుంట
మరణం: 02-11-2024
ఆప్యాయతానురాగాలతో మంచితనానికి మారుపేరుగా,
చెరగని చిరునవ్వుతో, నలుగురికి ఆదర్శవంతురాలువై,
మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయావు..
దివికెగిసిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుడ్ని ప్రార్థిస్తూ....,
మీ.. కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శ్రీమతి పిన్నిక శారద గారు
మరణం: 02-11-2024
పెద్దకర్మ: ది. 10-11-2024 ఆదివారం, మా స్వగృహమునందు, మంగళగుంట గ్రామం, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

**వార్తాప్రభ - పంచాంగం**

**9-11-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : అష్టమి 10:37 వరకు

నక్షత్రం : శ్రవణం 11:47 వరకు

వర్జ్యం : 03:59 నుండి 05:12 వరకు

దుర్ముహూర్తం : 06:09 నుండి 07.39 వరకు

రాహుకాలం : 09.09 నుండి 10:34 వరకు

మంచి సమయం : లేవు

సూర్యోదయం : 6:18 కి

సూర్యాస్తమయం : 5:42 కి

# మెరుగైన వైద్యసేవలు అందించాలి : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పి.సత్యకుమార్ సూచించారు.స్థానిక టూ టౌన్ సెంటర్ నూకాలమ్మ గుడి వద్ద మెడ్వే సంజీవిని ఆసుపత్రిని మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులను, సేవలను పెంచి వాటిని మెరుగుపరుస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు.మెడ్ వే సంజీవని ఆసుపత్రిలో పేదలకు ప్రభుత్వ ప్రతిపాదిత సేవలు తెల్లకార్డుదారులకు అందించేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా దీనిపై త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), మెడ్వే వ్యవస్థాపకుడు టి.పలనియప్పన్,మెడ్వే సంజీవని ఆసుపత్రి అధినేత డాక్టర్ నెక్కంటి సూర్య ప్రకాష్,పలువురు వైద్య ప్రముఖులు తెదేపా, భాజపా,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీలో ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వైద్య సాయం: మంత్రి సత్యకుమార్



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఏపీలో ఆరోగ్య శ్రీ కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల వైద్య సాయం అందిస్తామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'వైద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మాప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకుగానూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4 వేల కోట్లు ఖర్చు చేసేందుకు నిర్ణయించింది' అని ఆయన పేర్కొన్నారు.

# ముద్దాయి అరెస్టు..

● **5లక్షల విలువైన సొత్తు స్వాధీనం**



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ప్రజలు ఇల్లు వదలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని కాకినాడ రూరల్ సీఐ డిఎస్ చైతన్య కృష్ణ ప్రజలకు సూచించారు. శుక్రవారం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో సిఐ చైతన్య కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు ఐదు లక్షలు విలువ చేసే 59 గ్రాములు బంగారం,1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కే వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు..

# మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు కృషి :విసి మురళీకృష్ణ



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** జెఎన్టియుకె ప్రాంగణంలో ఉపకులపతి సమావేశపు మందిరంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో జెఎన్టియుకె మెరుగైన ర్యాంకు సాధించేందుకు గాను ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపీఎస్సీహెచ్ఇ) నియమించిన నిపుణుల కమిటీ యూనివర్శిటీ అధికారులతో సమావేశమైంది. జెఎన్టియుకె ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) డైరెక్టర్ ప్రొ. ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ,రెక్టార్ ప్రొ. కెవి.రమణ,ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్,ఓఎస్డ్ ప్రొ.డి.కోటేశ్వరరావు, నిపుణుల కమిటీ అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.గుణ శేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ. మురుగన్, జెఎన్టియుకె యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్.మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పనితీరును మెరుగుపర్చి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మొదటి 10 స్థానాలలో నిలిచేలా చేయాలనే ఉద్దేశ్యంతో ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపీఎస్సీహెచ్ఇ) ప్రతీ విశ్వవిద్యాలయానికి నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెఎన్ టియుకె యూనివర్శిటీకి అన్నా యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ.గుణశేఖరన్, వెల్లూరులోని విట్ డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకింగ్స్ ప్రొ. మురుగన్లతో కూడిన కమిటీని నియమించిందన్నారు. జెఎన్టియుకె యూనివర్శిటీ ఎన్ఐఆర్ఎఫ్-2027 ర్యాంకింగ్స్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు యూనివర్శిటీలోని రెగ్యులర్ అధ్యాపకులకు పూర్తిస్థాయి రీసెర్చ్ స్కాలర్స్ ను కేటాయిస్తామన్నారు. విదేశీ విద్యార్థుల ప్రవేశాలను మెరుగుపర్చేందుకు, ఎంటెక్,పిహెచ్ డి వంటి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తామని, ఫ్యాకల్టీ స్టూడెంట్ రేషియో (ఎఫ్ఎస్ఆర్)ను పెంచేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు గాను యూనివర్శిటీ నుండి డెడికేటెడ్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రొ.గుణ శేఖరన్, ప్రొ.మురుగన్లు యూనివర్శిటీ డైరెక్టర్లు,అధికారులతో సమావేశమై ఎన్ఐఆర్ఎఫ్ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తదుపరి యుసిఇకెలోని మౌలిక సదుపాయాల కల్పన,వసతులను, ఇంజనీరింగ్ విభాగాలను, ప్రయోగశాలలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ధి డైరెక్టర్ ప్రొ. వి. రవీంద్ర, డిఏఏ ప్రొ. జి. యేసురత్నం,అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ. ఏ. ఎం. ప్రసాద్, లీగల్ అండ్ గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ.ఎన్. బాలాజీ,ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ. ఏ. కృష్ణమోహన్, ఐటి అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొ. పి. సుబ్బారావు, ఎఫయుఆర్ డైరెక్టర్ ప్రొ.ఏ.స్వర్ణ కుమారి, ఇఓడబ్ల్యుఅండ్ జి డైరెక్టర్ ప్రొ.యువి. రత్నకుమారి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) ప్రొ.డి.హరిత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జివిఎస్ఆర్. దీక్షితులు,ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా.ఆర్. మధు,తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ లో ఓరియంటేషన్ ప్రోగ్రాం పోటీ పరీక్షలకు మెటీరియల్ అందించిన "శ్యామ్" ఇనిస్టిట్యూట్ అధినేత



**కాకినాడ రూరల్,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ వారి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం. పోచయ్య,రాధా మాధవి అధ్యక్షతన క్యాంపస్ లో గల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు ప్రసిద్ధమైన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత శ్యామ్ ముఖ్యఅతిథిగా, క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.కమల కుమారి విశిష్ట అతిథిగా మాణికి రెడ్డి హెల్త్ కేర్ వ్యవస్థాపకులు డా.మానికిరెడ్డి సత్యనారాయణ మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ పీజీ సెంటర్ కు తాను ఒక పూర్వ విద్యార్థినేని అప్పట్లో ఇక్కడ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పీజీ విద్యార్థిగా తన జీవితంలో ఎన్నో విలువైన పాటలను నేర్చుకున్నానని అట్లాంటి పీజీ సెంటర్లో చదువుతున్న విద్యార్థులకు తన వంతు కృషిగా పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. తనవంతుగా అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని లైబ్రరీకి డిజిటల్ క్లాసులు వినడానికి వీలుగా ఒక మంచి టెలివిజన్ ను, వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తామని తెలియజేశారు ఎంతోమంది గొప్పవారు చదువుకున్న ఈ పీజీ సెంటర్లో ఎక్కువమంది పేద విద్యార్థులు చదువుతుంటారు అట్లాంటి వారిని దృష్టిలో ఉంచుకొని రాబోవు కాలంలో మరీ ఏదైనా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.కమల కుమారి మాట్లాడుతూ సమయపాలన జీవితం,సమాజం మంచి ఆశయాలను కలిగి ఉండడం,నిబద్ధత కలిగి ఉండడం కష్టపడి పనిచేసే తత్వం ఉండడం విద్యార్థి దశ నుండి అలవర్చుకుంటే రాబోవు తరాల్లో అనేక విజయాలను అధిరోహించవచ్చని చెప్పడానికి ఉదాహరణగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత శ్యామ్ ని తీసుకొని నిరంతరం కష్టపడుతూ తనతో పాటు చుట్టూ ఉన్న సమాజానికి ఏదో ఒకటి చేయాలి అనే సంకల్పం అలవర్చుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా డా.మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్యానికి విజయానికి మధ్యలో మనం చేసే కృషి అతి ముఖ్యమైనదని దానికి తగిన విధంగా విద్యార్థులు తమ దయనందన జీవితాన్ని తీర్చిదిద్దుకోవాల్సిందిగా తెలియజేశారు . పిదప యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగ నైపుణ్యాలు కెరియర్ డెవలప్మెంట్, విదేశీ అవకాశాలను ఏ విధంగా చేజిక్కించుకోవాలి అనే అంశాలను పి పి టి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి ఆఫీసర్స్ డాక్టర్.ఎం. శ్రీదేవి, డాక్టర్.హరిబాబు విద్యార్థులకు దేశ సేవలో ఈ యూనివర్సిటీ స్థాయిలో పనిచేసే వివిధ అవకాశాలు గూర్చి క్షుణ్ణంగా విశదీకరించారు.ఈ కార్యక్రమంలో హేమలత వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలకు రంగం సిద్ధం

● **ఈనెల 10న ఓటర్ల లిస్టు ప్రకటన**



**పెడన,నవంబర్ 8 (వార్తాప్రభ) :** అయినవారికి పదవులను కట్టబెట్టేందుకు ప్రభుత్వం మరో అంకానికి తెరతీసింది. పదవుల కోసం తహతహలాడుతున్న తమ్ముళ్లకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. నీటి సంఘాల ఎన్నికలను జరిపేందుకు సన్నాహాలు చేస్తుంది. మేరకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే షెడ్యూల్లో ప్రకటించారు. ఇరిగేషన్ అధికారుల సూచన మేరకు రెవెన్యూ శాఖ ఓటర్ల లిస్టును తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. భూముల సర్వే నెంబరు ఆధారంగా ఓటర్ల లిస్ట్ లను తయారు చేస్తున్నారు. ఈనెల 10వ తేదీన ఫైనలిస్టు ప్రకటించ నున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికలను నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పెడన మండల పరిధిలో రెండు డిస్ట్రిబ్యూషన్ కమిటీలు (డీసీ) ఉన్నాయి. కౌతరం సాగునీటి సెక్షన్లో తొమ్మిది నీటి వినియోగదారుల అసోసియేషన్ ఉన్నాయి. కవుతరం డిసి పరిధిలో ఆరు సంఘాలు పనిచేస్తున్నాయి. కౌతరం1 (106)వడ్లమన్నాడు(107) నడుపూరు(108) కౌతరం2(109) కవి పురం(110) నందిగామ( 111) అసోసియేషన్ లకు ఎన్నికలు జరగనున్నాయి. చేవేంద్ర పెనుమల్లి చోడవరం సంఘాలు బంటుమిల్లి సెక్షన్ లోకి వెళ్ళాయి. ఇవి కమలాపురం డి సి పరిధిలో ఉన్నాయి. మూడు సంఘాలు గుడ్లల్లేరు మండలంలో మూడు సంఘాలు పెడన మండలంలో ఉన్న కవుతరం డీసీ చైర్మన్ గా గతంలో పెడన మండలానికి చెందిన టీడీపీ నేత శలపాటి వీరప్రసాద్ గతంలో ప్రాతినిధ్యం వహించారు. మరి ఇప్పుడు పరిస్థితి ఏంటో వేచి చూడవలసి ఉంది.

# పీఎంపీల సమస్యలు పరిష్కరించాలి

●**మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన పీఎంపీల సంఘం**



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** మెడ్ వే సంజీవి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబును మర్యాద పూర్వకంగా కలిసి ప్రాథమిక వైద్యుల సమస్యలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపిన పిఎంపి కాజులూరు కరప మండల అధ్యక్షులు జె వి వి.సూర్యనారాయణమూర్తి సెక్రటరీ ఆర్. వినాయక కుమార్ కాకినాడ టౌన్ అధ్యక్షులు సిహెచ్.ఏడు కొండలు,సెక్రెటరీ కె.శ్రీనివాసరావు, సభ్యులు మధు తదితర సభ్యులు పాల్గొన్నారు

# రెయిన్బో లో నూతన వస్త్రాలు పంపిణీ



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 106 రెయిన్బో అధ్యక్షులైన బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన స్థానిక జగన్నాధపురం రైన్బో చిల్డ్రన్స్ హోమ్ నందు జ్యోతి కుమారుడు మిక్కీ పుట్టినరోజు సందర్భంగా హోమ్ లో పిల్లలందరికీ నూతన వస్త్రాలు,మిఠాయి , పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గవర్నర్ వనుం శ్రీనివాసరావు గవర్నర్ ఏరియా రిప్రజెంట్ కే.సతీష్ రెయిన్బో క్లబ్ పిఆర్ఓ మణి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో కుటుంబ సమస్యల పరిష్కార వేదిక



**పెడన,నవంబర్ 8 (వార్తాప్రభ) :** సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు అఖిలభారత మానవ హక్కుల సంస్థ అధ్యక్షురాలు అమ్మిరెడ్డి రజిని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అఖిలభారత మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో ఈ వేదికను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాదుల సలహా సంప్రదింపులతో ఆయా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం గాంధీనగర్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించబడతాయని చెప్పారు. కుటుంబంలో ఎదురవుతున్న సమస్యలు ఆస్తులకు సంబంధించిన సమస్యలను చట్ట పరంగా పరిష్కారం చూపిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని రజని కోరారు

# ఎన్ ఎల్యూ ఎఫ్ విశాఖ జిల్లా తూర్పు అధ్యక్షునిగా జిఎస్



**కాకినాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులుగా జి.శ్రీనివాసరావుని నియమింపడం జరిగిందని ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ,మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ పల్లా శ్రీనివాస్,భరత్ వెలగపూడి రామకృష్ణ సూచనలతో ఈ నియామకం జరిగిందన్నారు.నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ, ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి గుడి అప్పారావు,బుజ్జి,విశాఖ జిల్లా ఫౌండేషన్ కార్యదర్శి చుక్కా సుదర్శన్ రావు సూచనలు,సలహాలతో సేవకార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

# ధన్వంతరి జయంతోత్సవాల వేడుకలను విజయవంతం చేయాలి



**కంకిపాడు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఈనెల 10వ తేదీ విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రం నందు జరిగే ధనవంత్రి జయంతోత్సవాల వేడుకలను విజయవంతం చేయాలని కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కంకిపాడు లోని నాయి బ్రాహ్మణ సంఘ కార్యాలయంలో జయంతోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు వణుకూరు సురేష్ బాబు , రిమ్మనపూడి బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ పదో తేదీనాడు జరిగే ధన్వంతరి జయంతోత్సవాలకు కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ తరలిరానున్నారని.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు. శాసనసభ్యులు. శాసన మండలి సభ్యులు.. పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. రెండు జిల్లాల నాయి బ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకునూరు సుబ్బారావు, ధన్వంతరి జయంతోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు. అవనిగడ్డ ఆంజనేయులు ,వణుకూరు విక్రమ్ ,తెన్నేటి ప్రకాష్ ,ఇంటూరి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ లో ఓరియంటేషన్ ప్రోగ్రాం పోటీ పరీక్షలకు మెటీరియల్ అందించిన "శ్యామ్" ఇనిస్టిట్యూట్ అధినేత




**కాకినాడ రూరల్,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ వారి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం.పోచయ్య, రాధా మాధవి అధ్యక్షతన క్యాంపస్ లో గల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు ప్రసిద్ధమైన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత శ్యామ్ ముఖ్యఅతిథిగా, క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.కమల కుమారి విశిష్ట అతిథిగా మాణికి రెడ్డి హెల్త్ కేర్ వ్యవస్థాపకులు డా.మానికిరెడ్డి సత్యనారాయణ మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ పీజీ సెంటర్ కు తాను ఒక పూర్వ విద్యార్థినేని అప్పట్లో ఇక్కడ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పీజీ విద్యార్థిగా తన జీవితంలో ఎన్నో విలువైన పాటలను నేర్చుకున్నానని అట్లాంటి పీజీ సెంటర్లో చదువుతున్న విద్యార్థులకు తన వంతు కృషిగా పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ విద్యార్థులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. తనవంతుగా అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని లైబ్రరీకి డిజిటల్ క్లాసులు వినడానికి వీలుగా ఒక మంచి టెలివిజన్ ను, వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తామని తెలియజేశారు ఎంతోమంది గొప్పవారు చదువుకున్న ఈ పీజీ సెంటర్లో ఎక్కువమంది పేద విద్యార్థులు చదువుతుంటారు అట్లాంటి వారిని దృష్టిలో ఉంచుకొని రాబోవు కాలంలో మరీ ఏదైనా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.కమల కుమారి మాట్లాడుతూ సమయపాలన జీవితం,సమాజం మంచి ఆశయాలను కలిగి ఉండడం,నిబద్ధత కలిగి ఉండడం కష్టపడి పనిచేసే తత్వం ఉండడం విద్యార్థి దశ నుండి అలవర్చుకుంటే రాబోవు తరాల్లో అనేక విజయాలను అధిరోహించవచ్చని చెప్పడానికి ఉదాహరణగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత శ్యామ్ ని తీసుకొని నిరంతరం కష్టపడుతూ తనతో పాటు చుట్టూ ఉన్న సమాజానికి ఏదో ఒకటి చేయాలి అనే సంకల్పం అలవర్చుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా డా.మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్యానికి విజయానికి మధ్యలో మనం చేసే కృషి అతి ముఖ్యమైనదని దానికి తగిన విధంగా విద్యార్థులు తమ దయనందన జీవితాన్ని తీర్చిదిద్దుకోవాల్సిందిగా తెలియజేశారు. పిదప యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగ నైపుణ్యాలు కెరియర్ డెవలప్మెంట్, విదేశీ అవకాశాలను ఏ విధంగా చేజిక్కించుకోవాలి అనే అంశాలను పి పి టి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి ఆఫీసర్స్ డాక్టర్.ఎం. శ్రీదేవి, డాక్టర్.హరిబాబు విద్యార్థులకు దేశ సేవలో ఈ యూనివర్సిటీ స్థాయిలో పనిచేసే వివిధ అవకాశాలు గూర్చి క్షుణ్ణంగా విశదీకరించారు.ఈ కార్యక్రమంలో హేమలత వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.


# బీసీ స్టడీ సర్కిల్లో డీఎస్సీ ఎస్జీటీ ఉచిత శిక్షణ

● **ఈ నెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలి.**

● **బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు**

**విజయవాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** డీఎస్సీ-ఎస్జీటీ పరీక్షకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఏపీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా పొందిన దరఖాస్తుకు బయోడేటాబీ కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, టీసీ, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జెరాక్సు కాపీలను సమర్పించాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షకు మించకూడదన్నారు. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికచేసి 60 రోజులపాటు ఉచితశిక్షణతో పాటు స్టైపెండ్, స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏదైనా సందేహం ఉంటే విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్ను సంప్రదించాలని కె.శ్రీనివాసరావు సూచించారు.

# నూజివీడు ఉపవిద్యాశాఖాధికారి సందర్శన



**నూజివీడు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సేవియా పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకొనుట జరిగినది. పదివతరగతి విద్యార్థినీ విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు ,హిందీ ,సైన్స్, లెక్కలు, సోషల్ సబ్జెక్ట్ లయందు పలు ప్రశ్నలు అడిగినారు. నీతి కథను చెప్పటం జరిగినది. ఆరు ,ఏడు, ఎనిమిది తరగతులకు ఈ రోజు జరుగుతున్న పరీక్షను పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థుల జవాబులకు సంతృప్తి వ్యక్తము చేసారు. విద్యార్థినీ విద్యార్థులను ఏ రోజు ఇచ్చిన వర్క్ ను ఆరోజే కంప్లీట్ చెయ్యాలని పెండింగ్ ఉంచుకోవద్దని సూచించారు . ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులు వందశాతం పాస్ అయ్యేందుకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి. రాధికారాణి , స్కూల్ మేనేజ్ మెంట్ కమీటి ఛైర్మన్ వీరయ్య,ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విజయవాడ ఫిల్మ్ ఛాంబర్ లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి...

● **మారబత్తుల గోపాల్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్**




**తిరువూరు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** నవంబర్ 16 న విజయవాడ గాంధీ నగర్ ఫిల్మ్ ఛాంబర్ లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని మారబత్తుల గోపాల్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ముఖ్యమంత్రి నిన్న కూటమి దళిత యం.యల్.ఏ లతో సమావేశం ఏర్పాటు చేసి వర్గీకరణ పట్ల కోర్టు తీర్పుకు అనుకూలంగా ముందుకు వెళదామని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం, అభినందనీయం, ధన్యవాదాలు.. ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ విషయంలో నిన్న తీసుకున్న నిర్ణయం త్వరగా అమలు చేయడం ద్వారా మాదిగలకు న్యాయ చేసినట్లు అవుతుందని. గతంలో వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేసిన చంద్రబాబు నాయుడు కోర్టుతీర్పు గౌరవిస్తూ ఇప్పుడు కూడా త్వరగా వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లకు ముందుగానే వర్గీకరణను అమలు చేయడం ద్వారా మాదిగ విద్యార్థులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం. 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ఉద్యమానికి అండగా వున్న సీనియర్ నాయకులను అందరినీ కలుపుకొని భవిష్యత్ లో పోరాటానికి సిద్ధం అవడం కోసం ఈ నెల 16 వ తేదిన విజయవాడలో జరిగే రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య హాజరవుతారని కావున జిల్లాలో అందరూ ముఖ్యనాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సమావేశం లో పాల్గొని జయప్రదం చేయాలని గోపాల్ కోరారు. ముందుగా రాష్ట్ర సమావేశ కరపత్రాలను తిరువూరు తహశీల్దార్ ఆఫీసు ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొర్లపాటి రత్నారావు ,దుబ్బాకు మురళీ .కొలికపోగు రంజిత్ ,భానుమూర్తి , కంచపోగు కోటి , సిద్దు ,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## "అడ్డగూడూరు అంగన్వాడి 3వ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం"



**అడ్డగూడూరు: నవంబర్ 08( వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంగన్వాడి మూడవ కేంద్రంలో శుక్రవారంనాడు అడ్డగూడూరు పట్టణానికి చెందిన నోముల మాధవి ఉపేందర్ ల కుమారుడు నోముల యశ్వంత్ కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి మూడవ కేంద్రం టీచర్ మల్లమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మల్లమ్మ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడిలో చేర్పాలని కోరారు. విద్యతోపాటు పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, మహిళలు,ఆయా తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో ఘనంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**జవహర్ నగర్, నవంబర్, 10:(వార్త ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డిక్షనరీలని అందజేశారు. ఈ కార్యక్రమంలోమేయర్ శాంతి కోటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మరియు జవహర్ నగర్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, స్థానిక కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాలు, డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వం షురూ



**మల్కాజిగిరి నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల రక్షణ ధ్యేయంగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సలీమా అన్నారు. శుక్రవారం కుషాయిగూడ లో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో మల్కాజిగిరి నియోజకవర్గం సంబంధించి జర్నలిస్టులకు రాష్ట్ర కార్యదర్శి సలీమా, నాయకులు తన్నీరు శ్రీనివాస్, ఎంఎల్ పద్మా రెడ్డి, గుమ్మడి ప్రసాద్, బెలిదే అశోక్ ల చేతుల మీదుగా నూతనంగా సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు యూసుఫ్ రవి, పటేల్ నరసింహ, సంజయ్, పబ్బు మల్లేష్ గౌడ్, సుధాకర్, సాంబశివరెడ్డి, దుర్గాప్రసాద్, జాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలను పంపిణీ చేసిన గొట్టిముక్కల



**కూకట్ పల్లి,నవంబర్8(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జనహృదయ నేత,ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో మేకల రమేష్ ఆధ్వర్యంలో దయారుగూడ లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో కూకట్పల్లి బస్టాప్ వద్ద గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు,శివ చౌదరి, గోవింద్ గౌడ్,నాగార్జున,రమణ, సతీష్,జ్యోతి,కృష్ణవేణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జాయ్ అలుకాస్ ఫౌండేషన్ వారి సౌజన్యముతో "అనురాగ్"లో యూనిఫామ్ వితరణ








**కాప్రా, నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** నేడు "అనురాగ్" ప్రత్యేక అవసరాల పాఠ శాల యందు విద్యార్థి, విద్యార్థినిలకు ఉచితముగా యూనిఫామ్ వితరణ కార్యక్రమము ఉదయము 11.30 గ. లకి శ్రీమతి బిందు మరియు విద్యార్థుల తల్లి దండ్రులచే జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో 99 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా డా. రామ్ అందరికి స్వాగతము పలికి ముందు పలుకులుగా యాదృచ్ఛికముగా ఈ రోజు మన తెలంగాణ ముఖ్య మంత్రి వర్యుల జన్మ దినోత్సవము మరియు మన విద్యార్థి అయిన అనురాగ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా రైల్వే ఉద్యోగి ప్రసన్ కుమార్ ఉద్వేగముగా మాట్లాడుతూ "అనురాగ్" నందు తమ పిల్లలను ఎంతో ఆప్యాయతతో క్రమశిక్షణగా సేవలందించుచున్న డా. రామ్, శ్రీమతి బిందు, డైరెక్టర్ మరియు ఉపాధ్యాయులను కొనియాడారు. అనంతరము అందరికి కృతజ్ఞతలు డా. రామ్ తెలిపారు. ఈ కార్యక్రమమునకు సహాయ సహకారములు అందించిన జాయ్ అలుక్కాస్ ఫౌండేషన్ వారికీ మానేజ్ మెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ కుస్తీ పోటీలకు సెలెక్ట్ అయిన నరేందర్ ను అభినందించిన బిసి నేత భేరి

**హైదరాబాద్, నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ముద్దంగుల శేఖర్ చంద్ర గారి రెండో అబ్బాయి నరేందర్, శిక్షకులు శ్రీకాంత్ యాదవ్ గారి ప్రియ శిష్యుడు నరేందర్ మరి ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ గారికి కూడా అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేస్తూ మరి ఎంతోమంది శిష్యులని కుస్తీ పోటీలో శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ స్థాయిలో వాళ్ళని తీర్చిదిద్దినందుకు వారికి కూడా మనస్ఫూర్తిగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కుస్తీ పోటీల్లో విజయం పొందుతూ అంతర్జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు సెలెక్ట్ అయిన సందర్భంగా నేతాజీ నగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ తరపున వారికి సన్మానించడం జరిగింది. మరి నేతాజీ నగర్ లో ప్రతి యువకుడు కూడా ఈ విధంగా మన నరేందర్ లాగా స్పోర్ట్స్ రంగంలోనే కాక ఇంట్రెస్ట్ ఉన్న యే రంగంలో నైనా శిక్షణ పొంది మరి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి మరి కాలనీకి మంచి పేరు తెచ్చి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా మన నరేందర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ నరేష్ మరియు శ్రీకాంత్ యాదవ్ కుస్తీ పోటీలలో అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం చాలా సంతోషకరమని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మరి ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులని ప్రోత్సహించి వాళ్ళకి అన్ని విధాల ప్రభుత్వ ఆదుకోవాలని మరి అనేక ప్రతి



మండలంకు ఒక క్రీడా ప్రాంగణం కుస్తీ శిక్షణ ప్రాంగణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. క్రీడాకారులకు ప్రభుత్వాలు అండగా నిలబడాలి అని అన్నా రు. క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని పుట్టిన ఊరికి కన్నతల్లి తండ్రికి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు నేటి యువతరం క్రీడారంగంలో ముందుండాలి అని అన్నారు.

# ముఖ్యమంత్రి పేదల పక్షపాతి రేవంత్ రెడ్డి -శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీకి చెందిన రవితేజ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్బంగా తెలియచేశారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. చైర్మన్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు ఇబ్రహీం మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

**-మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**



**మల్కాజిగిరి : నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిరేక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## అంకెనపల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు..



**కూకట్పల్లి,నవంబర్8 (వార్తాప్రభ)** :కూకట్ పల్లి చిత్తరమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన అంకెనపల్లి వారి వివాహ వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కూకట్ పల్లి వాస్తవ్యులు అంకెనపల్లి(కురుమ) సుశీల,ఐలేష్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె ప్రీతీ మరియు అల్లుడు బల్రాజ్ వివాహ వేడుకలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు.

## హైదరాబాద్

## రామ్ రెడ్డి చికెన్ మార్ట్ శుభారంభం




**శేరిలింగంపల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రెడ్డి చికెన్ మార్ట్ ను శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాన్ని వినియోగదారులకు అందించి మంచి పేరును గడించా లన్నారు .మార్కెట్ లో ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో, యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విఠల్,రాజు నాయక్,శేఖర్,ప్రభాకర్, రంగస్వామి,కృష్ణ నాయక్, విజయ్ బసని,శివ,సురేష్, తిరుపతి,నరసింహ రాజు, పండు,తిరుపతి,రామ్ రెడ్డి చికెన్ షాప్ యాజమాన్యం సురేష్,స్థానిక నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండానే అక్రమంగా మట్టి రవాణా

- రెవిన్యూ అధికారులు ఉన్నట్టా లేనట్టా?
- అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించని వైనం
- అక్రమ మట్టి రవాణాకు అధికారుల అండదండలే కారణం అంటూ ఆరోపణలు
- అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానిక ప్రజలు







**తొర్రూరు నవంబర్ 8 (వార్తా ప్రభ)** తొర్రూర్ డివిజన్ పరిధిలో ని కంటాయపాలెం గ్రామం నుండి తొర్రూరు పట్టణ కేంద్రానికి అక్రమంగా వ్యవసాయ ట్రాక్టర్లతో మట్టి రవాణా చేస్తున్నారు. ఈ మట్టి రవాణా దరిదాపుగా 20 ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. రెవిన్యూ అధికారులకు చరవాణి ద్వారా సమాచారం అందించినప్పటికీ ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకుంటూనే" ఎలాంటి చర్యలు చేపట్టకుండా" నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చర్చనీ అంశంగా మారింది. అధికారుల తీరు చూస్తుంటే ఈ అక్రమ మట్టి రవాణా చేసే ట్రాక్టర్ యజమానులకు రెవిన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని అనుమానం వ్యక్తం అవుతుంది. అక్రమ మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లకు ఎలాంటి నెంబర్ ప్లేట్లు లేవు అధికారికంగా ఎలాంటి పర్మిషన్లు లేవు. వీరిని ప్రశ్నించే వాళ్ళు పట్టించుకునే అధికారులు లేకుండా పోవడం హాస్యాస్పదం. ప్రభుత్వం ఒకవైపు అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదంటూ చెబుతున్నా కూడా అధికారులే నిబంధనలకు నీళ్లు పోయడం విశేషం. ఈ అక్రమ మట్టి దందాలకు, అడ్డుకట్ట వేసేది ఎన్నాడంటూ, ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ దందా దారుల నుండి,అధికారులు నెలసరి చేతివాటాలు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని వదంతులు వినిపిస్తున్నాయి కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి, కంటాయపాలెం గ్రామం నుండి తొర్రూరుకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై విచారణ చేపట్టి, అక్రమ మట్టి రవాణాకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని ఈ అక్రమ దందాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## "చౌళ్ల రామారంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం"



**అడ్డగూడూర్: నవంబర్ 08( వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామంలో లో సిసిఐ ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సీసీఐ నిర్వాహకులు శుక్రవారం ప్రారంభించారు . ఈ సందర్భంగా సీసీఐ ద్వారా కొనుగోలు చేసే నిర్వాహకులు మాట్లాడుతూ.. రైతులు తమ పండించిన పత్తిని 8% తేమ మించకుండా నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలన్నారు. 8% గల నాణ్యమైన పత్తికి రూ 7521/- రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యతగల పత్తిని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎడిటోరియల్

## పవన్ ఇంకా హ్యాపీగా లేరా ?

ఏపీలో టీడీపీ కూటమిలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఆయన ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి అయిదు నెలలు అయింది. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పవన్ ని ఎంతో గౌరవంగా చూసుకుంటారు. కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న బీజేపీ పెద్దలు పవన్ ని తమ సన్నిహితుడిగా భావిస్తారు. ఇలా దేశంలో చూసినా ఏపీలో చూసినా పవన్ రాజకీయంగా అధికారికంగా అత్యంత బలవంతుడుగా ఉన్నారు. ఆయన తలచుకోవాలే కానీ ఆయన మాట చలామణీ అయి తీరుతున్న సందర్భం ఇది. ఇలా విశేషంగా అధికారాలు కలిగి ఉండి పవన్ గత అయిదు నెలల పాలనలో హ్యాపీగా లేరా. మరీ ముఖ్యంగా సొంత నియోజకవర్గం పిఠాపురంలో ఆయన పర్యటించినపుడు ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో తన మనసులోని భావాలను కుండబద్దలు కొట్టేశారు. హోం శాఖ పనితీరు మార్చుకోవాలని సూచించారు. లేదా తానే ఆ పదవిలోకి వస్తాను అని కూడా ఒక బలమైన సంకేతాలు పంపించారు. ఈ నేపథ్యంలో డీజీపీ మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చారు. హోం మంత్రి వంగలపూడి ఒకటికి మూడు సార్లు మీడియా ముందుకు వచ్చి ఇది ప్రజా ప్రభుత్వం పవన్ చేసిన సూచనలను అన్నీ పాజిటివ్ గా తీసుకుంటామని ఏపీలో పకడ్బందీగా లా అండ్ ఆర్డర్ ని నిర్వహిస్తామని కూడా ప్రకటించారు. అంతే కాదు పవన్ తో హోం మంత్రి అనిత భేటీ అయి అన్ని విషయాలూ చర్చించారు. వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. అలాగే మీడియా ముఖంగానూ చెప్పారు. ఇక పవన్ ఏ విధంగా ఏపీలో హోం శాఖ పనితీరుని చూడాలని అనుకుంటున్నారో ఆయన చెప్పినట్లుగానే అన్నీ అమలు చేస్తామని కూడా పేర్కొన్నారని అంటున్నారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం మీద అలాగే మెగా ఫ్యామిలీ మెంబర్స్ మీద ఇలా చాలా మందిని వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్న వారి మీద కఠిన చర్యలకు ప్రభుత్వం దిగింది. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను కూడా వరసబెట్టి అరెస్ట్ చేస్తోంది. అయితే వారిని అరెస్ట్ చేసినా నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టకుండా బెయిల్ వచ్చేలా కేసులు పెడుతున్నారు. దాంతో వారు అరెస్ట్ అయినా బయటకు వచ్చేస్తున్నారు. దీని వల్ల ఏమి లాభం అన్న చర్చ అయితే వస్తోంది. మరో వైపు చూస్తే కనుక కఠినమైన శిక్షలు వారికి వేస్తే తప్ప ఈ ఆగడాలు అగవని అంటున్నారు. ఆ విధంగా చేయాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఉన్న చట్టాల మేరకు అంతే జరుగుతోంది. దాంతోనే పవన్ ఈ రకమైన చర్యల పట్ల అంతగా హ్యాపీగా లేరు అన్న చర్చ అయితే నడుస్తోంది. అయితే పవన్ కోరుకున్నట్లుగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అసభ్య పదజాలంతో మాట్లాడేవారిని పట్టుకుని కఠిన దండన విధించాలీ అంటే కొత్తగా చట్టాలను తీసుకుని రావాల్సి ఉంటుంది. ఆ విధంగా చేస్తామని కూడా కూటమి ప్రభుత్వం చెబుతోంది. అదే జరిగితే కచ్చితంగా నాన్ బెయిల్ బుల్ కేసులు పడతాయి. మరి అంతవరకూ పవన్ హ్యాపీగా ఉండగలరా అంటే ఏమో అన్నదే జవాబుగా వస్తోంది. మొత్తానికి పవన్ లో ఆవేశాన్ని ఏపీ అంతా చూసింది. కానీ హోం శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలు మాత్రం ఆయనకు పూర్తి సంతృప్తిని ఇస్తున్నాయా అంటే పవన్ కళ్యాణ్ పూర్తి సంతోషంగా లేరు అని గ్రామాలలో అనుకుంటున్నారు అని చెబుతున్నారు. మొత్తానికి పవన్ అయితే ఆగ్రహంతో ఉన్నారా అంటే ఏమో రానున్న రోజులలో జరిగే పరిణామాలే దానికి జవాబు చెప్పాల్సి ఉంటుంది అని అంటున్నారు.

## మహాకూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేస్తోంది,.

● రెడ్డిగూడెం మండల కూటమి నేతలు



**రెడ్డిగూడెం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి):**ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేస్తుందని, అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు విస్తృతమైన సేవలు అందిస్తున్నారని రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జనసేన అధ్యక్షులు కాంతారావు, బిజెపి అధ్యక్షులు బలగని గోపి పేర్కొన్నారు. రెడ్డిగూడెంలో వారు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను క్రమేపి అమలు చేస్తుందన్నారు. పించన్ల పెంపు, డీఎస్సీ నియామకం, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, వరద బాధితులకు సత్వర సాయం, తదితర సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నిరుద్యోగ సమస్య నివారణకు రాష్ట్రంలో భారీగా పరిశ్రమల ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి చర్యలు, ఆర్ అండ్ బి రోడ్ల గుంతల మరమ్మత్తులకు కేటాయింపు, ఉచిత ఇసుక పాలసీలతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలో ఇటీవల అధికారులు సక్రమంగా పనిచేయటం లేదంటూ, మహాకూటమి నేతలను ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలను ఆయన ఖండించారు. అధికారులు సక్రమంగా పనిచేస్తున్నారని, తెలుగుదేశం, జనసేన, బిజెపి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం అని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు రెడ్డిగూడెం మండలంలో మహాకూటమి నాయకులు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

## మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)** నియోజకవర్గం వత్సవాయి మండలం కన్నె వీడు గ్రామంలో చిల్లకల్లు న్యూ హోప్ మినిస్ట్రీస్ వారిచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించారు. ఈ సందర్భంగా న్యూ హోప్ మినిస్ట్రీస్ ద్వారా పేద ప్రజలకు చేస్తున్నటువంటి సేవలను తాతయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, కర్నాటి రఘు, ఆదిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల అధికార దుర్వినియోగం, కుళ్ళు రాజకీయాల సంకెళ్ళు తెంచుకొని.......

● ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గా భైరా రామకోటేశ్వరరావు బాధ్యత స్వీకారం

● "భైరాను అభినందించిన కళ్లే నాగేశ్వరరావు,ముప్పురి హరీష్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ నాయకుల అధికార దుర్వినియోగం, కుళ్ళు రాజకీయాల సంకెళ్ళు తెంచుకొని...ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గా భైరా రామకోటేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో ఆయన ఉదయం జాయింట్ డైరక్టర్ ఆఫ్ప్రాసిక్యూషన్స్ వి.రాజేంద్రప్రసాద్, ఎం. విజయ, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లాం ఆజోయ్ ప్రేమక్కుమార్ సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు .భైరారామకోటేశ్వరరావు 1998లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడివాడలో మొదటిసారిగా ప్రాసిక్యూషన్స్ డిపార్ట్ మెంట్లోకి ప్రవేశించారు. అనంతరం గుడివాడలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా, విజయవాడలోడిప్యూటీ డైరక్టర్, జాయింట్ డైరక్టర్ , అదనపు డైరక్టర్గా, డైరక్టర్గా వరకు పనిచేశారు. 2020లో గత వైసీపీ ప్రభుత్వం ఆయనను వేధింపులకు గురిచేసింది. ఆ పార్టీకి చెందిన చెందిన వ్యక్తిని ఈయన స్థానంలో నియమిమంచేందుకు గాను భైరాను అనంతపురం పోలీసు ట్రైనింగ్ కాలేజీకి బదిలీ చేసింది. ఈ విధంగా తనను బదిలీ చేయడం సర్వీసు రూల్స్కు విరుద్ధమంటూ గత ప్రభుత్వ ఆదేశాలపై భైరా హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు భరానునగరంలోనే నియమించాలని తీర్పునిచ్చింది. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఆ తీర్పును పట్టించుకోకపోవడంతో భైరా తిరిగి హైకోర్టులో కోర్టు ధిక్కారణ పిటీషన్ను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకుఎట్టకేలకు భైరాను విజయవాడలో అదనపు డైరక్టర్ గా నియమిస్తూ గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా వుండగా 2023లో కడప జిల్లా గాలివీడు మండలాధ్యక్షుడు (వైసీపీ), కడప జిల్లా వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడైన జిల్లా సుదర్శనరెడ్డిని డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గా గత ప్రభుత్వం నియమించింది. ఈయన నియావకం చెల్లదని మళ్లీ భైరా రామకోటేశ్వరరామ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో సుదర్శనరెడ్డి నియామకం చెల్లదని తీర్పు ఇచ్చింది. దీంతో ప్రభుత్వం భైరాను హైకోర్టు ఆదేశాలతోడైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్గా నియమించింది. చివరికి బుధవారం ఆయనను డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గురువారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తనను డీఓపీగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. హోం మంత్రి అనిత, ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజితక్కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రాసిక్యూటర్లందరూ బాధితులకు న్యాయం జరిగే విధంగా పనిచేయాలని, నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రాసిక్యూటర్ వ్యవస్థను పటిష్ట పరచాలని తెలిపారు. ప్రతి నెలా సమీక్షా సమావేశాలు నిర్వహించడం.ద్వారా కొత్త చట్టాల (బీఎన్ఎస్) పట్ల అవగాహన పెంచుకొని పోలీసులతో సమన్వయపరుచుకొంటూ బాధితులకు న్యాయం జరిగే విధంగా నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా ప్రాసిక్యూటర్లందరూ వ్యవహరించాలన్నారు. డైరక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్స్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన భైరా రామకోటేశ్వరరావును పలువురు న్యాయవాదులు, ప్రాసిక్యూషన్స్ డిపార్ట్మెంట్ అధికారులు, రాజకీయ నాయకులు పుష్పగుచ్చాలు సమర్పించి దుశ్శాలవాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. వీరిలో టీడీపీ నాయకుడు, న్యాయవాది కళ్లే నాగేశ్వరరావు, ముప్పూరి హరీష్, జాయింట్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వి.రాజేంద్రప్రసాద్, ఎం.విజయ, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియే కమిషన్స్ రాష్ట్ర అధ్యక్షుడు లాం అజోయ్ ప్రేమ కుమార్ తదితరులున్నారు.

# ఇంద్రకీలాద్రిపై అనధికార అర్చకుల వేట మొదలయింది

● నలుగురు అనధికార అర్చకులని స్వయంగా గుర్తించిన ఈ ఓ కే ఎస్ రామారావు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై అనధికార అర్చకులు భక్తులను భ్రమ పెట్టి తమ పబ్బం గడుపుకొంటున్నారనే ప్రచారం జరుగుతోంది. దాంతో ఉలిక్కిపడిన ఈ ఓ తానే స్వయంగా రంగంలోకి దిగారు. శుక్రవారము ఆలయ కార్యనిర్వహణాధికారిశ్రీ కె.యస్.రామారావు కొండ క్రింద గల ఘాట్ రోడ్డు మొదలు ఉన్నశ్రీ అమ్మవారి ఆలయము మొదలుకొని, కొండపైన లక్ష్మి గణపతి ఆలయము,శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయము, నాగ పుట్ట, శ్రీ నటరాజ స్వామి ఆలయము,శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయము, భక్తులు కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశము,శ్రీ అమ్మవారి ప్రదాన ఆలయము వద్ద ఉచిత దర్శనము చేసుకొని భక్తులుబయటకు వచ్చు మార్గము వద్ద విస్తృత తనఖీలు నిర్వహించారు. కొన్ని చోట్ల అనధికారక అర్చకులను గుర్తించారు. ఘాట్ రోడ్డుఅంజనేయ స్వామి గుడి వద్ద శర్మ, సంగావరపు నాగేశ్వరరావు. శ్రీ లక్ష్మి గణపతిఆలయము వద్ద పూజలు జరిగే చోట చెరువు నాని. సాంబ శివ అను వారినిగుర్తించుచడం జరిగింది. వారి విషయమై సెక్యూరిటీ వారికి తగు ఆదేశములు జారీచేయటమైనది. ఇకపై ఆలయములో ఎక్కడైననూ అనధికారక అర్చకులనునియంతరించుటకు అన్ని రకములుగా కఠిన చర్యలు తీసుకోనుచున్నామనిఈ సందర్భంగా కార్యనిర్వహణాదికారి కే ఎస్ రామారావు హెచ్చరించారు. ఆలయసెక్యూరిటీ వారికి కూడా తగు కఠినమైన చర్యలకు ఆదేశములు జారీ చేశారు.ఆలయ పూజారులు ఇకపై వివిధ రకములైన కంకణములు కట్టుట,నిమ్మకాయలు ఇచ్చుట వగైరా అన్నియూ ఆలయములో ఏ యొక్క ప్రదేశములువద్ద నైననూ భక్తులకు ఇవ్వకుండా అన్ని రకాలుగా చర్యలుతీసుకొంటామని, ఆదేశములు ఉల్లంఘించిన వారిపై కఠినమైనచర్యలు తీసుకొంటామని తెలియజేశారు..

# ఇకనుండి ఇంద్రకీలాద్రిపై కంకణం కేవలం రూ 5 లకే అమ్మాలి

**కంకణాలు అధిక ధర అమ్మకాలపై ప్రత్యేక నిఘా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలే. ఆలయ ఈ ఓ ...కే ఎస్ రామారావు**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇకపై దేవస్థానము ప్రధాన ఆలయము నుండి బయటకు వచ్చే మార్గంలోవద్ద అనగా ఫోటోలు విక్రయించు వద్ద దేవస్థానము వారిచే రూ..50/- కి (10 కంకణములు) / ఒక కంకణము కేవలం రూ.5/- లకు ఇచ్చు పద్దతిన, ఉచితముగా కంకణములు కట్టుటకు దేవస్థానమునకు చెందిన అర్చకస్వామి వారిని షిఫ్ట్ పద్దతిన నియమించి, కంకణములు భక్తులకు అందుబాటులోఉంచుటకు అన్ని చర్యలు తీసుకొనబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీకె.యస్.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారము మహిళా భక్తులకు శ్రీ అమ్మవారికిఅలంకరణ చేసిన గాజులు మరియు ఉచిత పుస్తక పంపిణీ ఆలయకార్యనిర్వహణాధికారి వారు చేపట్టగా, భక్తులు నుండి విశేష స్పందన లబించిందిఅని తెలియజేశారు. కార్తిక మాసము సందర్భముగా శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయము నందుమహన్యాస పూర్వక ఏకాదశి అభిషేకం, సహస్ర లింగార్చన ప్రతీ రోజు మధ్యాహ్నం3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు రుసుము రూ.500/- ల పై భక్తులుపాల్గొన వచ్చును. కార్తిక సోమవారము, ఏకాదశి, పౌర్ణమి మాస శివరాత్రి రోజులకుబిల్వార్చన, ఏకాదశి, రుద్రాభిషేకం, మధ్యాహ్నం 3 గంటలకు నుండి రాత్రి 7గంటల వరకు టిక్కెట్ రుసుము పై రూ.2,000/- ల పై భక్తులు పాల్గొనవచ్చుని ఈ ఓ వినతిపత్రం లో పేర్కున్నారు.

## 7,10,468 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)** నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం గ్రామానికి చెందిన బొప్పిడి కోటి ఇటీవ లే అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందిన అనంతరం వైద్యానికి అయినటువంటి ఖర్చును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 7,10,468 రూపాయల చెక్కును బాధితు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య), మురుకుట్ల వెంకటేశ్వరరావు (బక్కయ్య), మురుకుట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మణపల్లిలో టిడిపి సభ్యత్వం కార్యక్రమం



**కలువాయి నవంబరు 07 (వార్తాప్రభ)** మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామం నందు వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం కిశోర్ రెడ్డి చిలకూరి ప్రసాద్ కలువాయి మహేశ్ బ్రహ్మణపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 46 వ, డివిజన్ తెదేపా అధ్యక్షులు ధీటి ప్రభ దాసుకి విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాధ్ అభినందనలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణ,గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో పట్ల భద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న 46 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు ధీటి ప్రభదాసు ని ఎమ్ పి కేశినేని శివనాథ్ అభినందించారు. ఆయన ఆదేశాల మేరకు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా ,ఉత్తరాంధ్ర ఇంఛార్జ్ బుద్దా వెంకన్న అలాగే మాజీ కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ సూచనల మేరకు 46వ డివిజన్ లో డిగ్రీ చదువుకున్న విద్యార్థుల దగ్గర షుమారు 550కి పైన ఎమ్మెల్సీ ఓటు అప్లికేషన్స్ సేకరించారు. ఈ అప్లికేషన్స్ ను 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభుదాస్ ఎమ్ పి కేశినేని శివనాథ్ కి అందచేసారు..రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం కొండ మరియు డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ అప్లికేషన్స్ సేకరణకు సహకరించన 46వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో 46వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ధనాల శ్రీనివాసస రావు పాల్గొన్నారు...

## ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం చేసిన ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు)



**రెడ్డిగూడెం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** )రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామం ఎస్సీ వాడ కి మంతెన చిన్న మరియమ్మ ఇటీవల కాలంలో మృతి చెందారు. ఎంతో ఆర్థిక సమస్యలో ఉన్న వారి కుటుంబాన్ని టిడిపి యువ నాయకుడు, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) స్థానిక నాయకులతో కలిసి సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. వారి అవసరం ఏమిటని తెలుసుకుని వచ్చే ఆదివారం నాడు జరిగే పెద్ద రోజు కార్యక్రమానికి తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం, 5000 వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఎంతో కాలంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ బాధితులకు సహాయం అందిస్తున్న ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మాతంగి రామారావు, ఉయ్యూరు సుకుమార్ రెడ్డి చాట్ల అచ్చియ్య, పల్లెపాం రమేష్, బాబురావు, మంతెన వెంకటేశు, పులపాక అనంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా హక్కుల పట్ల అవగాహన ర్యాలీ

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ప్రధాన**



**న్యాయమూర్తి అరుణ సారిక**

**మచిలీపట్నం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి జిల్లా కోర్ట్ సెంటర్ వరకు ప్రజలకు న్యాయ సేవా హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు. ర్యాలీ అనంతరం న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది జిల్లా కోర్టు సెంటర్ లో మానవహారం ఏర్పడి ప్రజల హక్కుల అవగాహన కు సంబంధించిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయమూర్తులు న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన ఉండాలని, ప్రజలు న్యాయ సేవ హక్కులను తెలుసుకోవాలని అన్నారు. న్యాయసేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఏమైనా సందేహాలు ఉన్నాయెడల న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, పారా లీగల్ వాలంటీర్లు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీలో చేరిన పెనుగంచిప్రోలు వైస్ యంపిపి గుంటుపల్లి శ్రీనివాసరావు.

**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)**జగ్గయ్యపేట నియోజకవర్గం – జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గం ముండ్లపాడు గ్రామానికి చెందిన పెనుగంచిప్రోలు మండల వైస్ యంపిపి గుంటుపల్లి శ్రీనివాసరావు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి నందు పెనుగంచిప్రోలు



# రాష్ట్ర బీసీ చైర్మన్ గా సొంటి నాగరాజు

**జగన్ కు అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేదు-. ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి.**




**మచిలీపట్నం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**జగన్ కు ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వెళ్లాలని, లేకపోతే రాజీనామా చెయ్యాలని వైయస్ షర్మిల అన్నారు. మచిలీపట్నం శుక్రవారం వలందపాలెం లో రాష్ట్ర బిసి చైర్మన్ శౌంఠి నాగరాజు ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి సిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ చంద్రబాబు బీసీలను పట్టించుకోవడం లేదని అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయం మేనిఫెస్టోలో సూపర్ 6 పథకం ను అమలు చేస్తానని ఇప్పుడు ఒక్క ఉచిత గ్యాస్ తప్ప ఇంకేం అమలుచెయ్యలేదు అని ఎద్దేవా చేశారు. జగన్ 5 సంవత్సరాలు అధికారంలో ఉండి బీసీ లను ఉద్ధరిస్తానని ఏ ఒక్క బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదని జగన్ కూడా బీసీలను మోసం చేశారన్నారు. జగన్ కు ధైర్యం ఉంటే అసెంబ్లీ సమావేశానికి తన ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లాలని హితవుపలికారు.బీసీలపై ప్రేమ ఉంటే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కుల గణన ను తక్షణమే చేపట్టాలని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి కుల గణన ను అమలు చేస్తున్నారని, అందరికి న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ లక్ష్యం అని అన్నారు. చంద్రబాబు నాయుడు బీసీ ల పై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ఇప్పటివరకు అమలచేయలేదు ఎందుకని ప్రశ్నించారు. బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చిత్తశుద్ధి లేదని, రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి నీ చెయ్యగలరా అని అన్నారు.బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఒకటే చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గతంలో 90 కులాలు ఉన్న బీసీలను 149 కులాలకు పెంచిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కు దక్కుతుందని, బీసీలకు స్వర్ణయుగం రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో నిరూపితమైందని అన్నారు. బీసీలకు ఎటువంటి అన్యాయం జరిగిన ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను అమలు పరచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ చైర్మన్ గా నియమితులైన శౌంఠి నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ ల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే వ్యక్తి నాగరాజు అని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బీసీలు సర్వతో ముఖాభివృద్ధికి రాహుల్ గాంధీ అధ్యక్షతన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం కొనసాగిస్తామని అన్నారు.6 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఆంధ్ర ప్రజల అభివృద్ధికి కృషి చేసిన నిత్య కృషివల్లుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ను చూడడానికి మహిళలు, వృద్ధులు, పెద్ద ఎత్తున ప్రజలు ఎగబడ్డారు. తమ అభిమాన నాయకుడు రాజశేఖర్ రెడ్డి కుమార్తెను చూడటానికి చిన్న తోపులాట జరిగిన ఆమెను చూసి ప్రజలు ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ మతిన్, పవన్, రాజా మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 10వ తేదీన జరగనున్న అఖిల భారతీయ కోలి/ముదిరాజ్ సమాజ్ ఎన్నికల్లో పాల్గొననున్న**

## ఆంధ్రప్రదేశ్ కోలి/ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.గురునాధం.



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో సుమారు 15 కోట్ల మంది కోలి/ముదిరాజ్/ ముత్తారయ్యర్ కులానికి సంబం ధించిన వారు ఉన్నార ని అఖిల భారతీయ కోలి/ముదిరాజ్ సమాజ్ కేంద్ర కార్యాల యం దేశ రాజధాని ఢిల్లీలో గలదని ఈ సంఘానికి గతంలో ఈ దేశానికి రాష్ట్రపతిగా చేసిన రామనాధ్ కోవింధ్ కోవింద్ చాలా కాలం జాతీయ అధ్యక్షునిగా వ్యవహరించారని. వి గురునాధం తెలిపారు.అదే విధంగా కొంతకాలం ఉజ్జయిని నుంచి పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సత్యనారాయణ పవర్ అధ్యక్షులుగా పనిచేశారని.భారత దేశంలో కోలీ కుల ప్రత్యేకతను ఆయన వివరించారు.ఈనెల 10వ తారీఖున తిరిగి ఈ సంఘానికి సంబంధించి ఎన్నికలు జరుపుటకు అఖిల భారత కోలి/ముదిరాజ్ సమాజ్ సంఘం నిర్ణయించిందని ఈ ఎన్నికల్లో సిమ్లా నుంచి మాజీ బిజెపి పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర కాశ్యప్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉజ్జయిని మాజీ ఎంపీ సత్యనారాయణ పవర్ మధ్య పోటీ జరగనుందని. వి గురునాధం తెలిపారు.ఈ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కోలి/ముదిరాజ్ సమాజ్ సంఘం అధ్యక్షులు అయిన వి.గురునాధం ని ఈ నెల 10 న తేదీన జరగనున్న ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా జాతీయ కమిటీ కోరినందున నేడు ఢిల్లీకి వెళ్లనున్నట్టు ఆంధ్రప్రదేశ్ కోలి/ముదిరాజ్ సమాజ్ సంఘం అధ్యక్షులు వి.గురునాధం తెలిపారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి గా యలగాల నూకాలమ్మ నియామకం

**బి సి సంఘం ఇంకా బలమైన పునాదుల పతిష్ఠత విజయవాడ నగరంపై, ఆర్ కృష్ణయ్య ప్రత్యేక దృష్టి విజయవాడ నగర అధ్యక్షులుగా కనిశెట్టి లక్ష్మణరావు నియామకం**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 8: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమిలో తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరుణంలో బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అమరావతి రాజధాని విజయవాడ నగరంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దానిలో భాగంగాజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జిగా, సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా యలగాల నుకాలమ్మను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర అధ్యక్షులుగా కనిశెట్టి లక్ష్మణరావును ఆర్ కృష్ణయ్య నియమించారు. అంతేగాక లక్ష్మణరావు కు సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా కూడా బాధ్యతలను అప్పగించారు. సంఘం విజయవాడ యువజన అధ్యక్షునిగా పీసా అరుణ్ కుమార్ కుట్టి ని కృష్ణయ్య నియమించారు. అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తమ్మిన దుర్గారావును కృష్ణయ్య నియమించారు. ఈ సందర్భంగా కనిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ తమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య ప్రస్తుతం సంఘానకు సంబంధించిన అన్ని రాష్ట్ర పదవులను రద్దు చేశారని చెప్పారు. ఈనెల 24వ తేదీన కొత్త కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తమను ఈ నెల ఏడో తేదీ నుంచి ఈ నూతన పదవుల్లో కొనసాగిస్తూ ఆర్. కృష్ణయ్య ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య మార్గదర్శకత్వంలో బిసి కులాల సమస్యల పరిష్కారం కోసం తాము పోరాటం చేస్తామని కనిశెట్టి లక్ష్మణరావు పేర్కొన్నారు. అన్ని విధాలుగా బీసీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు నవంబర్ 8 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్, వాడాలి గ్రామానికి చెందిన,కొల్లిపర బాబురావు కు నలభై ఒక్క వేల రెండు వందల డెబ్బై అయిదు రూపాయిలు చెక్కును, కలిదిండి గ్రామానికి చెందిన ఊసల కార్తీక్ కు డబ్బై నాలుగు వేల ఏడు రూపాయిలు చెక్కును, దొడ్డిపట్ల గ్రామానికి చెందిన పెన్మెత్స హరినాధ్ రాజుకు ఒక లక్ష రూపాయిలు చెక్కును కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేద విద్యనభ్యసించిన వారికి భృతిని కనీసం రూ. 10వేలు చేయాలి

**-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేదాధ్యయనం పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న పండితులకు భృతిని కనీసం రూ. 10వేలు అందించాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీరికి నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ప్రకటించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. భారతదేశం వేద భూమి అని.. అటువంటి చోట వేద విద్యను అభ్యసించిన పండితులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనుక ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులలో నిరుద్యోగ భృతి పదాన్ని సంభావనగా మార్చాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉండగా తిరుమల తిరుపతి దేవస్థానంకి సంబంధించి వేద పారాయణ సభ్యులైన 1,150 మంది ఘనాపాటిలకు రూ. 16 నుంచి రూ. 22 వేలు., క్రమాపాటిలకు రూ. 17 నుంచి రూ. 23 వేల వరకు సంభావనను పెంచినట్లు ఈ సందర్భంగా మల్లాది విష్ణు గుర్తుచేశారు. అలాగే టీటీడీలో ఖాళీగా ఉన్న 700 పోస్టులను వేద పారాయణ పథకం కింద భర్తీకి పూనుకోగా.. అధికారుల అలసత్వం కారణంగా నాడు కార్యరూపం దాల్చలేకపోయిందన్నారు. కనుక ప్రభుత్వం తక్షణమే ఆ ఖాళీలను నిరుద్యోగులుగా ఉన్న వేద పండితులతో భర్తీ చేయాలని సూచించారు. అప్పటివరకు కనీస భృతి రూ. 10 వేలు అందించవలసిందిగా కోరారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు .



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "విజయవాడ %-% శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా చేపట్టనున్న సీ ప్లేన్ సర్వీసు"ను విజయవాడలోని పున్నమి ఘాట్ నుండి "స్కై మీట్స్ సీ" పేరుతో సీ ప్లేన్ డెమో కార్యక్రమం శనివారం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని "స్కై మీట్స్ సీ" పేరుతో నిర్వహించనున్న సీ ప్లేన్ డెమో కార్యక్రమాన్ని ప్రారంబించనున్నారు.ఈ సందర్భంగా విజయవాడ నగరంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఈరోజు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర అధికారులతో కలిసి శుక్రవారం పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను మరియు పార్కింగ్ మొదలగు వివరాలను తెలుసుకుని ప్రజలకు లా %ఱ% ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం వారు "విజయవాడ %-% శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా సీ ప్లేన్ సర్వీసు" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంబించడం జరుగుతుంది. పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని, ప్రజలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి చిన్న లోపాలు లేకుండా భద్రతా పరంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా, డి.సి.పి.లు గౌతమి షాలిని, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి , కృష్ణ మూర్తి నాయుడు , ఎస్.వి.డి.ప్రసాద్ , మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ , ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ , ఏ.సి.పి.లు, రెవెన్యూ అధికారులు, ఫైర్ అధికారులు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐ,పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదుకు సతి వియోగం

**పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు**



**మచిలీపట్నం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్ కు సతీ వియోగం. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాబా ప్రసాద్ సతీమణి శ్రీదేవి శుక్రవారం మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్ మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నగరంలోని ప్రముఖులు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన నాయకులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. భౌతిక కాయాన్ని సందర్శనార్థం బలరాముని పేట లోని ఆమె స్వగృహంలో ఉంచారు. గనుల భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కొనకళ్ళ జగన్నాధం రావు (బుల్లయ్య ),జనసేన పార్టీ మచిలీపట్నం నియోజవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మోటమర్రి శ్రీదేవికి ఘన నివాళులర్పించారు. శనివారం అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రశ్నించే గొంతుక కావాలి!




ప్రశ్నించే గొంతుక
అభివృద్ధికి సూచిక
అదే లేకపోతే
మనుగడ అధోగతే!
ప్రశ్నించే తత్వము
అలవర్చుకోవాలి
విద్యార్థులకవసరముజి
పురోగతికి మార్గము
సిగ్గులేని సమాజాన్ని
నిగ్గుతేల్చే గళము
స్వార్థపరుల నైజాన్ని
కడిగివేసే కలము
కావాలి కావాలి
స్పందించే హృదయము
రావాలి రావాలి
మదిలో చైతన్యము
ప్రశ్నించక పోతే
అత్యంత ప్రమాదము
కనువిప్పు రావడం
నిజముగా దుర్లభము
మన హక్కుల కోసము
సమ సమాజం కోసము
ఎంతైనా అవశ్యము
జన జాగృతి కోసము

**-గద్వాల సోమన్న,**
9966414580

## ఈ నెల 14 న జరిగే ప్రజాపోరు ను జయప్రదం చేయండి - సిపిఎం



**రెడ్డిగూడెం నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి):**ఈనెల 14 వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ లో జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు పిలుపునిచ్చారు. రెడ్డిగూడెం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంలో విఫలం చెందాయనీ, రాష్ట్రంలో మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో విద్యుత్ భారాలు మోపి ప్రజలపై ఆర్థిక భారం పడేసే దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీనవిజయవాడలో "ప్రజా పోరు"కార్యక్రమం జల, జరుగుతుందనీ ప్రజలందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 న విజయవాడ లో జరిగే ఆందోళనలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ట్రూ అఫ్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి.

**● భారాన్ని వేస్తే బషీరాబాద్ ఉద్యమమే శరణ్యం ● వరదల అతివృష్టి కి నష్టపోయిన ఆటో డ్రైవర్లకు రూ 25వేల ఆర్థిక సహాయాన్ని పెంచాలి ● ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్.**




**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలపై మోపిన 18 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని, ఆటో కార్మికులకు వరదల అతివృష్టి కి నష్ట సహాయాన్ని రూ 25 వేలకు పెంచాలని ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ , వామన మూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐటీ యూసీ విజయవాడ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గుణదల విద్యుత్ సౌధ ఎదుట విజయవాడ ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గూడేల జనార్ధన్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోనేపూడి శంకర్ , వామన మూర్తి లు పాల్గొని మాట్లాడుతూ వరదల అతివృష్టి కి మూడు వేల ఆటోలు మునిగిపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వం కంటి తుడుపుగా చర్యగా పదివేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి చేతులు దులుపు కోగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆటో కార్మికులతో వెళ్లి స్వయంగా కలిసి ఆర్థిక సహాయాన్ని 25 వేలకు పెంచాలని కోరమని తెలిపారు. నెలరోజులైనా ఇంకా పెంచకపోవడం దారుణమన్నారు. రాజధాని గ్రామంలో రెండు రోజుల క్రితం సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష 20 వేల కోట్ల రూపాయల డిస్కంలు అప్పులో ఉన్నాయని చెప్పటం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన రూ 18 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని వేస్తే ప్రజలను మోసం చేయటమేనని దుయ్యబట్టారు.ఎన్ డి ఏలో వున్న టీడీపీ, బీజేపీ జనసేన పార్టీలు ఎన్నికల వాగ్దానంలో గత ప్రభుత్వ తప్పిదాలు చేయకుండా, సరసమైన ధరకు, సోలార్ సరఫరాతో ప్రతి గడపగడపకు, పల్లె పల్లెకు, కరెంటు చార్జీల భారాలు లేకుండా అందిస్తామన్నారని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, కరెంటు చార్జీల బారాలను వేస్తే మరో బషీరాబాద్ ఉద్యమానికి బాధితులు పునరంకితమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి వామనమూర్తి మాట్లాడుతూ విజయవాడ ఆటో కార్మికుల శోభ నుండి ఉపశమనం కలిగించేలా వరద నష్ట సహాయాన్ని రూ 25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటీయూసీ నగర కార్యదర్శి కొట్టు రమణారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి సుబ్రహ్మణ్యం, కోరి వెంకచ్చి, ప్రసాద్, బి శ్రీను, చారి, కొండ, మూర్తి, వెంకన్న, టి శ్రీను, నాగేశ్వరరావు, పి శివ, కోటి, వివిధ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు, ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల ప్రారంభం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆదేశాలతో 49వ డివిజన్ వీరయ్య వీధి కొండ ప్రాంతంలో మొదటి విడతగా రూ 34 లక్షల వ్యయంతో రిటైనింగ్ వాల్ ,(రక్షణ గోడ) నిర్మిస్తున్నామని బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ తెలిపారు. వీరయ్య వీధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను కూటమి నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య వీధి కొండ ప్రాంతవాసులు ఇకపై ఆందోళన చెందనవసరంలేదన్నారు. వర్షానికి మట్టి నాని కొండ రాళ్లు దొరలకుండా ఈ రిటైనింగ్ వాల్ రక్షణగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమిపాలనలో పశ్చిమంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పశ్చిమం లోని రోడ్లు, డ్రైనేజీలు, సైడ్ కాలువలను నిర్మించి, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరుస్తూ మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి అధ్యక్షులు బడుగు వెంకన్న, కొమరకిరణ్, బడుగు అప్పారావు, పారా రాజు, దాసరి నరసింహారావు, ఎయి ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ, సచివాలయ ఇన్చార్జి విగ్నేష్, కాంట్రాక్టర్ విజయ్ ,జ్యోతిర్మయి స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## నాగారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**కీసర,నాగారం, నవంబర్,8:(వార్తా ప్రభ)** నాగారం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అందించారని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ముఖ్యమంత్రి పుట్టిన రోజును ఎంతో సంతోషంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, పంగా హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పు రామ్ రెడ్డి, గూడూరు అశోక్ గౌడ్, ర్యాల అశోక్ యాదవ్, కో ఆప్షన్ మెంబెర్ ఆదం షఫీ, అన్నం రాజు సురేష్,సతీష్ గౌడ్ , మాదిరెడ్డి భూపాల్ రెడ్డి, దాసరి రాంరెడ్డి, ముక్క శ్రీనివాస్ యాదవ్, సత్యం సాగర్, కౌకుట్ల శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్, కృష్ణ గౌడ్, సంజయ్, బిక్షపతి, షేక్ హౌస్, శ్రీశైలం యాదవ్,కాజా, శ్రీనివాస్ నేత, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం సహజ వనరులు దోచుకుంటున్న ఎమ్మెల్యే వసంత

- సంస్కారం గురించి మాట్లాడే నైతిక హక్కు వసంత కృష్ణ ప్రసాద్ కు లేదు
- కష్టపడి పైకి వచ్చిన వ్యక్తిని నేను
- తనపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చికి రావాలని సవాల్
- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పై మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శలు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):–** మైలవరం నియోజకవర్గంలో సహజ వనరులు దోచుకుంటున్న దోపిడీ దొంగ వసంత కృష్ణ ప్రసాద్ అని ఘాటు విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం సమన్వయకర్త జోగి రమేష్. మైలవరం లో జోగి రమేష్ పై వసంత కృష్ణ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఇబ్రహీంపట్నం లో తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ సంస్కారం గురించి మాట్లాడే నైతిక హక్కు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లేదని మండి పడ్డారు. తన రాజకీయ భవిష్యత్తు కోసం కన్నతండ్రిని దూషించిన ఘనత ఆయనదన్నారు. వసంత గురించి మాట్లాడి తన స్థాయి దిగజార్చుకోవటమే అవుతుందని, అసలు ఎన్ని పార్టీలు మారారో మీకైనా తెలుసా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనతో జాగ్రత్తగా ఉండాలని ఈసారి ఏ పార్టీకి వెళ్తారో తెలియదని, వలస వచ్చి మైలవరం సహజ వనరులను దోచుకుంటున్నాడని, టిడిపి నాయకులు, కార్యకర్తలు కనీసం గౌరవం కూడా లేదన్న విషయం గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన కుటుంబం మాత్రమే దోచుకుంటున్నారని టిడిపి కార్యకర్తలు ఉసురు మంటున్నారు. అడవి శాఖలో ఆయన దోపిడీకి అధికారుల బలి అయ్యారని, బూడిదను కూడా ఇష్టరాజ్యంగా దోపిడీ చేశారని, మళ్లీ ఇప్పుడు వైన్ షాపులలో వాటాలు దోచుకుంటున్నారని విమర్శలు గుప్పిచారు. తనపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను కష్టపడి పైకి వచ్చానని, మైలవరం నియోజకవర్గం తన సొంత తల్లి లాంటిదని,మళ్లీ మైలవరంలో జోగి శకం మొదలవుతుందని, తప్పకుండా నిలదొక్కుకొని తడాఖా చూపిస్తామని జోస్యం చెప్పారు. నిన్న కార్యకర్తల ఆత్మీయ సమావేశం చూసి వసంత కృష్ణ ప్రసాద్ లో భయం మొదలైందని, అభద్రత భావంతోనే తనపై లేనిపోని అవాకులు చాకులు పేలుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజకుల సమస్య పరిష్కరించండి

**మల్కాజిగిరిలో రజకుల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేసిన ఎమ్మెల్యే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి : నవంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్లో దశాబ్దాలుగా రజకులు ధోభిఘాట్ ఏర్పాటు చేసుకుని అక్కడే తమ కులవృత్తి చేసుకుంటే కొన్ని తరాల వారు జీవనోపాధి సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో దోభిఘాట్ ను అధునాతన సౌకర్యాలతో నిర్మించి ఇస్తామని బల్దియా అధికారులు రజకులను కోరడంతో కూల్చివేతకు ఒప్పుకున్నారు. దోభిఘాట్ ను కూల్చివేసిన అనంతరం చుట్టూ ప్రహారి గోడను నిర్మించిన తర్వాత స్థానికులు కొందరు అడ్డంకులు ధోబిఘాట్ స్థలం కాలనీకి చెందినదని ఒకరిద్దరు స్వార్థపూరిత ఆలోచనలతో అడ్డంకులుసృష్టిస్తున్నారు. మరో పైశాచికత్వం ఏంటంటే దోభిఘాట్లో ఏర్పాటు చేసిన, రజకులు తమ ప్రతిష్టకు ప్రతీకగా భావించే తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ( చిట్యాల) ఐలమ్మ విగ్రహాన్ని కూడా గుర్తు తెలియని దుండగులు తొలగించారు. దీని పోలీసులు కానీ అధికార పార్టీ నాయకులు గాని స్పందించలేదంటే రజకుల పట్ల మల్కాజిగిరిలో జరుగుతున్న వివక్షను అర్థం చేసుకోవచ్చు, ఇలాంటి పరిస్థితుల్లో మన రజక సోదరులకు నేనున్నానని భరోసానిస్తూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రంగంలోకి దిగారు. రజకులతో కలిసి స్థానిక అధికారుల నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరికీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తనదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. చట్టబద్ధంగా పోరాటం చేసేందుకు రజకులకు అన్ని విధాలుగా అంటే న్యాయవాదులకు అయ్యే ఖర్చులతో సహా తానే భరిస్తానని, అవసరమైతే హై కోర్టుకు వెళ్లి రజకులకు తిరిగి దోభిఘాట్ ను అప్పగించే వరకు తన చట్ట బద్ధమైన పోరాటం సాగుతుందని అన్నారు. అలాగే రజకులు ఎదుర్కుంటున్న మరో సమస్య అన్నపూర్ణ సొసైటీ లోని దోభిఘాట్ ను వెస్లీ సొసైటీ తమదని అక్రమంగా నిర్మాణం చేపట్టిన విషయాన్ని కలెక్టర్ కు తెలియజేస్తూ అధికారిక సర్వే నిర్వహించి రజకులకు స్థలాన్ని కబ్జాకోరుల చెరనుండి విడిపించి రజకులకు అప్పగించాలని కోరారు.

# హనుమాన్ నగర్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి,నవంబర్8(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని చౌరస్తా వద్ద శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన



వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 122 డివిజన్ అధ్యక్షుడు బాష్పాక యాదగిరి, 121 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్, శివకుమార్,వెంకట యాదవ్,విష్ణు, నారాయణ,కృష్ణ,మల్లేష్,ప్రకాష్, పరశురాం,యూసఫ్, యాకయ్య, మహిళలు, కాలనీవా సులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రెయినేజీపై బ్లాక్ లు ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే, కమిషనర్ శ్రీనివాస్ వెంటనే స్పందించాలి**

**వైసీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు డిమాండ్**



**ఇబ్రహీంపట్నం నవంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి బీ కాలనీ గజరాజు చెరువు ఎదురుగా జాతీయ రహదారి పక్కన డ్రెయినేజీ పునర్నిర్మాణం చేపట్టి నాలుగు నెలలు గడిచినా ఇంకా పూర్తి చేయలేకపోయారని వైఎస్సార్ సీపీ కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు విమర్శించారు. బీ కాలనీ గజరాజు చెరువు ఎదుట డ్రెయినేజీని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. డ్రెయినేజీ పొంగి మురుగు నీరు జాతీయ రహదారిపై ప్రవహిస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో డ్రెయినేజీని పునర్నిర్మించేందుకు జాతీయ రహదారి అధికారులు నాలుగు నెలల క్రితం పనులు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారని ఆరోపించారు. డ్రెయినేజీ మట్టిని తవ్వి అక్కడే పోశారని, డ్రెయినేజీని మూసివేసే బ్లాక్ లను సైతం రోడ్డుపై పోశారని చెప్పారు. నెలల తరబడి రోడ్డుపై బ్లాక్ లు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నివాసితులు వీటిని దాటి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపై పాఠశాల ఉండటంతో విద్యార్థుల రాకపోకలకు ఆటంకంగా ఉందని చెప్పారు. గతంలో రోడ్డు నిర్మాణం చేసిన దిలీప్ బిల్డ్ కాన్ సంస్థ నిర్వాకం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక మహిళ గాయపడినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలు పోక ముందే.. ఈ రహదారిపై అనేక సార్లు ప్రయాణించే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు స్పందించి జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డుపై ఉన్న బ్లాక్ లను డ్రెయినేజీ పై వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## "సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు"



**అడ్డగూడూర్: నవంబర్ 8 (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కెసయ్యద్, మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు ఖమ్మం పాటి ఉమ, చిత్తలూరి అశోక్, కూటీ కంటి రమేష్ ,చిత్తలూరు వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్లు కృష్ణ, మందుల కృష్ణ, ఖమ్మం పాటి నాగరాజు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మఠం శివాలయం పునర్నిర్మాణంలో కీలక ఘట్టం

**11న జగ్గయ్యపేటకు కృష్ణ శిలల ఆగమనం**

**శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద నుంచి మఠం శివాలయం వరకు శోభాయాత్ర**

**హిందూ బంధువులంతా పాల్గొనాలని నిర్మాణ కమిటీ విజ్ఞప్తి**



**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ** )జగ్గయ్యపేట పట్టణంలో పాలేటి ఒడ్డున పునర్నిర్మిస్తున్న మఠం శివాలయానికి వినియోగించే కృష్ణ శిలలు ఈ నెల 11వ తేదీ సోమవారం జగ్గయ్యపేటకు రానున్నాయని దేవస్థానం ట్రస్ట్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు ఘట్టి సాయి మాట్లాడుతూ నేపాల్ లోని పశుపతి నాథ్ దేవాలయం తరహాలో 16 స్తంభాలతో సర్వతోభద్ర మండల విధానంలో ప్రపంచంలోనే రెండవదిగా ఈ దేవస్థానం నిర్మాణం జరపాలని కంచి కామకోటి మూలమ్నాయ సర్వజ్ఞ పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారు ఆదేశించారని, నిర్ణయించారని వారి ఆదేశాల మేరకు నిర్మాణం జరుగుతుందని తెలిపారు కృష్ణశాలలను ఆగమనాన్ని పురస్కరించు కొని 11న సోమవారం ఉదయం గం10-02 ని.లకు చిల్లకల్లు రోడ్డులోని సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి శోభాయాత్రగా దేవస్థానం నిర్మాణస్థలికి తీసుకుని వస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగ వత్ బంధువులు, హిందూ బంధువులు శోభాయాత్రలో పాల్గొని జయప్రదం చే యాలని, తదనంతరం బాలాలయం వద్ద జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.నిర్మాణ కమిటీ ప్రతినిధులు నీలిశెట్టి వాసు, డోగుపర్తి రాము, సంకా భాస్కర్, సిమ్మసత్తి మల్లీ తదితరులు మాట్లాడుతూ కృష్ణ శిలల ఆగమన శోభాయాత్రకు పట్టణ ప్రముఖులు జగ్గయ్యపేట ఎమ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య)ను, శ్రీ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ చిట్టా లక్ష్మి నరసింహ శాస్త్రి, వేద పండితులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ తో పాటు అనేకమందిని ఆహ్వానించామని, భక్తులంతా పాల్గొని శ్రీ స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా శోభాయాత్ర కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

# అక్కచెల్లెమ్మ లందరికీ తోడుగా ఉంటా - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)**పట్టణం లోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యం లో చైర్మన్ సొంత నిధులతో యూనిఫాం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పిల్లలందరికీ చదువుతో పాటుగా క్రమశిక్షణ కూడా అలానే ఉండాలని, క్రమశిక్షణ తో మంచి పిల్లలుగా ఉండాలని, ఎల్లప్పుడూ మంచిమాటలు వినాలని,చెడు అలవాట్లు మానుకోవాలని, ఆరోగ్యకరంగా ఉండటానికి యోగ లాంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను చూసి వారి ఎంతో కష్టపడి చదివిస్తున్న వారి కష్టాలను చూసైనా వారి కష్టాలను తీర్చాలని,ఇప్పుడు సమాజం లో డబ్బు సంపాదించడం లో పోటీ ఉందని, మీరు అలా కాకుండా మంచి చేస్తూ, మంచి చేయడంలో పోటీ పడాలని, కన్న తల్లిదండ్రులను,పుట్టిన ఊరిని, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పుడు మర్చిపోకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మహిళలను చదువు మాత్రమే నిలబెడుతుందని,మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని,దసరా ముందు ఒక కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పిల్లలకు యూనిఫాం లేక ఇబ్బంది పడుతున్నారని ప్రిన్సిపాల్ మా దృష్టికి రావడం తో యూనిఫాం ఏర్పాటు చేస్తామని పిల్లలకు హామి ఇవ్వడం జరిగిందని, కనుక శాసనసభ్యులు చేతుల మీదుగా మీకు యూనిఫాం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇది ఒక్కటే కాకుండా ఏ ఆడపిల్లకు కష్టం వచ్చినా తోడుగా ఉంటామని, మంచిగా చదువుకునే పేద పిల్లలకు భవిష్యత్తు లో ఉన్నత విద్య అందించడం లో సహాయం చేస్తానని తెలియజేశారు.ఎన్ని కార్యక్రమాలు చేసిన రాని ఆనందం ఈరోజు మాకు కలిగిందని, సంతృప్తి గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ చిట్టి బాబు, ప్రిన్సిపల్ వాణి, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు,నోముల రఘు, దువ్వల రామకృష్ణ, గింజపల్లి కృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఇసుక పెద్ద మోసం - ప్రజలను ముంచిన కూటమి ప్రభుత్వం

అయోమయంగా ఇసుక పాలసీ – హెవీ టిప్పర్లతో ఓవర్ లోడ్ తో వే బిల్లు లేకుండా ఇసుక అక్రమంగా తరలింపు

జగ్గయ్యపేట నియోజకవర్గంలో యదేచ్ఛగా ఇసుక దోపిడి

నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)**నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగమే అధికారులు అమలు చేస్తున్నారు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి లోకేష్ కనుసన్నల్లో ఎంపీ కేశినేని చిన్ని బినామీగా జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ లలో ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుంది అన్నారు.ఇటీవల పెనుగంచిప్రోలు లో ప్రభుత్వం అనుమతినిచ్చిన ఇసుక క్వారీలలో పెద్ద పెద్ద మిషన్లతో లారీలలో ఇసుక ఎగుమతి చేస్తుండగా అనిగండ్లపాడు కు చెందిన తెలుగుదేశం నాయకులు అడ్డుపడిన సంఘటన వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.నియోజకవర్గాల అభివృద్ధికి ఎంపీ పనిచేయాలి తప్ప ఇలా డబ్బు సంపాదన కోసం వ్యవస్థలను నిర్వీర్యం చేయకూడదు అన్నారు.ఇటీవల వర్షాలు వలన పొలాలు ,రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వాటి మీద ఎంపీ దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు.ఎన్నికల హామీలలో ఉచిత ఇసుక ఇస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటుతున్న సామాన్యుడికి ఇసుక అందించే పరిస్థితి రాష్ట్రంలో లేదు అన్నారు.రోజు వందలాది లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తూ లక్షలాది రూపాయల దండుకుంటున్నది కూటమి పెద్దలు కాదా?అన్నారు.ఇప్పటికైనా ఎంపీ, ఆయన అనుచరులు అక్రమ ఇసుక రవాణానుఆపకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని తన్నీరు అన్నారు.ఈ యొక్క సమావేశానికి పాల్గొన్న జడ్పిటిసి ఏసుపోగు దేవమణి, ఎంపీపీ కొలుసు రమాదేవి, దుబ్బాక పల్లి సర్పంచ్ నగేష్, పెనుగంచిప్రోలు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు కనకదుర్గ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట నవంబర్ 8 (వార్తప్రభ)**పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్ నందు అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 1 ఏపీ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ (మెన్ , ఉమెన్) ఎక్విప్డ్, అన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2024 పవర్ లిఫ్టింగ్ పోటీలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి, లిటిల్ ఏంజిల్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీరాం బదరీ నారాయణ ,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,కౌన్సిలర్ కంచేటి గీతారాణి , లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.ఆర్.ఎస్ శ్రీనివాస్ , అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జనరల్ సెక్రెటరీ డి. దినేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# డూండీ రాకేష్ వాణిజ్య విభాగం సేవలుతో పాటుగా ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించిన ఎంపి కేశినేని శివనాథ్

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యాలయం ప్రారంభం**

**వాణిజ్య రంగానికి విజయవాడ ప్రధాన కేంద్రంలో డూండి రాకేశ్ ముందగు**

**పెద్దలు ఆశీస్సులతో ప్రజాసేవలో ముందడుగులు వేస్తా డూండి రాకేష్**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వం కారణంగా వాణిజ్య రంగానికి ప్రధాన కేంద్రమైన విజయవాడలో చాలా మంది వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారికి అండగా నిలబడి,నిరంతరం వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుండే టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ ప్రజాసేవ చేయటానికి ముందుకి రావాలని విజయవాడ ఎంపి కేశినేని ఆకాంక్షించారు. పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఎదురుగా డూండీ రాకేష్ ఏర్పాటు చేసిన టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డూండీ రాకేష్ కి భవిష్యత్తులో మంచి పదవులు వచ్చే అవకాశం వుందన్నారు. రాష్ట్రంలో వాణిజ్య సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా పోరాటం చేస్తున్నాడో..అదే విధంగా ప్రజాసేవ చేయటానికి ముందడుగు వేయాలన్నారు. రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారుఅనంతరం రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ గత ప్రభుత్వంలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి భయపడే పరిస్థితి వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాతే వ్యాపారస్తులు భయపడకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు.తనకి అండగా వుంటూ రాజకీయంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెద్దల ఆశీస్సులతో తాను ప్రజా సేవలో ముందడుగులు వేస్తానని రాకేష్ అన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గడ్డం రవి, విజయవాడ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ, టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, జిల్లా మీడియా కో–ఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, టిడిపి నాయకులు పత్తి నాగేశ్వరరావు, మోరబోయిన రాంబాబు, నూకల నాగేశ్వరరావు, కోణిజేటి రమేష్, కారంశెట్టి రాధ, సీనియర్ నాయకులు ఎమ్.సుబ్బయ్య, క్రిస్టియన్ సెల్ నాయకులు కామా దేవరాజు పాల్గొన్నారు.

# "భారత మహిళా మండలి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు

**అధ్యక్షురాలు రుత్తాల శ్రీ లక్ష్మీ దేవి**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ లోని భారత మహిళా మండలి ఆధ్వర్యంలో బుడమేరు వరదల సమయంలో బాధితులకు ఆహారపు సామాగ్రి, దుప్పట్లు, వస్తు సామాగ్రి అందజేసినట్లు అధ్యక్షురాలు రుత్తాల శ్రీ లక్ష్మీదేవి చెప్పారు. శుక్రవారం సాయంత్రం అజిత్ సింగ్ నగర్,59 వ డివిజన్ లోని ఎమ్. కే. బేగ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, ఆయాలకు చీరలు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఎస్. ఇమామ్ బాషా అధ్యక్షత వహిస్తూ ఇంతకు ముందు 1,2 తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్యాగులు మహిళా మండలి వారు ఇచ్చారని, ప్రస్తుతం 3,4,5 తరగతుల విద్యార్థులకు సుమారు 300 మందికి ఒక్కక్కరికి 5 నోట్ పుస్తకాలు చొప్పున పంపిణీ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలి సెక్రటరీ కామేశ్వరి, విజయశ్రీ, సుధారాణి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షురాలు సుధారాణి, టీచర్లు డి. పూర్ణ చంద్ర రావు, సంధ్య, నాగ పావని, షేక్ సైదా సాహెబ్, జాన్ సైదా, తల్లి తండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరికి ధన్యవాదములు తెలియజేసిన గెస్ట్ లెక్చరర్లు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాతబస్తీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని గెస్ట్ లెక్చలర్లు ఎమ్మెల్యే సుజనా చౌదరికి ధన్యవాదములు తెలియజేశారు. 2023-24 సంవత్సరం నుండి పనిచేస్తున్న అధ్యాపకులను 2025 వరకు రెన్యువల్ చేయవలసిందిగా ఎమ్మెల్యే సుజనా చౌదరిని వారు అభ్యర్థించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సంబంధిత అధికారులతో మాట్లాడి 2025 విద్యా సంవత్సరం వరకు వారి గడువును పొడిగించారు. రెన్యువల్ చేసినందుకు కృతజ్ఞతగా గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకుల బృందం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను శుక్రవారం కలిసి ధన్యవాదములు తెలియజేశారు.

# సంతలో సడేమియా...!

● మైలవరం జీవాల సంతలో సుంకం (సెజ్)దోపిడి ● కంచే చేను మేస్తున్న వైనం ● వచ్చే ఆదాయం బారిడు...చూపించేది జానెడు ● ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఏఎంసి సిబ్బంది ● ఎంతో కాలం నుంచి సెజ్ వసూళ్ల లో అవినీతి జరుగుతున్నా..పట్టించుకునే వారేరి....? ● నిద్రపోతున్న ఏఎంసి అధికారులు







**మైలవరం,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రతి శుక్రవారం జరిగే జీవాల సంతలో వసూళ్లు చేసే సుంకం సొమ్ము తో కొంతమంది మార్కెట్ యార్డ్ సిబ్బంది జేబులు నింపు కుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని అంటున్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే జీవాల సంతలో జీవాల కొనుగోలుదారుల నుంచి మార్కెట్ యార్డ్ సిబ్బంది ఒక్కొక్క జీవనికి రూ.100 లు చొప్పున వసూలు చేస్తున్నారు.ఈ వసూళ్ల ప్రక్రియ మొత్తం మార్కెట్ యార్డ్ సూపర్వైజర్,ఎల్ డి సి, ఎల్ డి సి అసిస్టెంట్ ఆధ్వర్యంలో జరుగుతుంది.శుక్రవారం జరిగే జీవాల సంతలో సుమారు రూ.10 నుంచి రూ.15 లక్షలు వ్యాపారం జరుగుతుం దని తెలిసింది.ఈ లెక్కన చూస్తే సెజ్ (సుంకం)రూపంలో ప్రతి శుక్రవారం మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఎంతవస్తుందో అర్ధమవుతుంది. అయితే సంతలో సుంకం వసూలు చేసే వారిని అడిగితే ఆ...ఎంతవస్తుందండి.. రూ.7000 లు లేదా 8000 లు అంతకు మించి రావండి అని చెప్పడం విశేషం. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఒక మేకనో, గొర్రెనో కొన్న వ్యక్తి మార్కెట్ యార్డ్ కు సెజ్ రూపంలో రూ.100 చెల్లిస్తే సిబ్బంది రసీదు ఇస్తారు.అదే 100 కంటే తక్కువ ఇస్తే ఆ మొత్తానికి రసీదు ఉండదు.అదే ఒక వ్యక్తి 10 జీవాలు కొంటే రూ.1000 లు సుంకం చెల్లించాలి.అయితే ఆ వ్యక్తి రెండు మూడు వందలు తగ్గించి ఇస్తే మాత్రం రసీదు ఇవ్వకపోగా ఆ సొమ్ము లెక్కలోకి రాదు.జీవాలు కొన్న వ్యక్తి కూడా డబ్బులు తక్కువ ఇచ్చాడు కాబట్టి రసీదు ఇవ్వమని గట్టిగా అడగలేని పరిస్థితి.ఇలా చాలా మందికి రసీదు లు ఇవ్వడం లేదని సాక్షాత్తు జీవాల కొనుగోలుదారులే ఆరోపిస్తున్నా రు.నెలలో నాలుగు వరాలు జరిగే సంతలో సూపర్వైజర్, ఎల్ డి సి, ఎల్ డి సి అసిస్టెంట్ కలిసి సుంకం సొమ్ము ఎంత నొక్కేస్తున్నారో ఇట్టే అర్ధమవుతుంది.అయితే ఈ అవినీతి సొమ్ము మొత్తం వీరు మాత్రమే తీసుకుంటున్నారా? లేక ఇంకా ఎవరికైనా వాటాలు వెళుతున్నాయా? అనే అనుమానం లేకపోలేదు.ఈ లెక్కలన్నీ తేల్చాలని జీవాల కొనుగోలు దారులు సామాజిక శాఖ అధికారులను కోరుతున్నారు.

.'కంచే చేను మేస్తున్న' చందాగా ఉంది ఎన్టీఆర్ జిల్లా మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పనిచేసే సిబ్బంది పనితీరు.మార్కెట్ యార్డ్ కు సెజ్ (సుంకం)రూపంలో వచ్చే సొమ్ములో ఎక్కువ మొత్తాన్ని గుట్టుచప్పుడు కాకుండా బొక్కేస్తూ ప్రభుత్వ ఆదాయా నికి గండి కొడుతున్నారు.మార్కెట్ యార్డ్ ఆవరణలో ప్రతి శుక్రవారం జీవాలు(మేకలు, గొర్రెలు)సంత నిర్వహి స్తుంటారు.ఇదే అదునుగా భావించి ఏఎంసి లో పనిచేస్తున్న కొందరు 'సంతలో సడేమియా'చేస్తున్నారు. సంతలో జీవలను కొనుగోలు చేసిన వారి నుంచి సెజ్ (సుంకం)రూపంలో వసూళ్లు చేస్తున్న సొమ్ముకు చాలా వరకు రసీదులు ఇవ్వకుండా ఆ మొత్తా న్నికైంకర్యం చేస్తున్నారు.ఈ అవినీతి భాగోతం ఎంతో కాలంగా సాగుతున్నా మార్కెట్ యార్డ్ సెక్రటరీ కానీ, మార్కెటింగ్ శాఖ అధికారులు గాని పట్టించుకోక పోవడంపై జీవాల కొనుగో లు దారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సుంకం కట్టించుకొని కొంత మందికి రసీదులు ఇవ్వకుండా పంపించే స్తున్నారని జీవాల కొనుగోలు దారులు ఆరోపిస్తున్నారు.వసూళ్లు చేస్తున్న సుంకం సొమ్ము ఎవరెవరి జేబుల్లోకి వెళు తున్నాయో సంబంధిత శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది.

వివరాలలోకి వెళితే........

# కుల మతాలకు అతీతం....లితీష్ సేవలు

● మైలవరం పట్టణంలో కొనసాగుతున్న లంక లితీష్ సేవలు ● మట్టా నాగేశ్వరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత అధ్యక్షుడు



**మైలవరం,నవంబర్ 8 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ సేవలు కొనసాగుతున్నాయి. కులమతాలకు అతీతంగా అందిస్తున్న లంక లితీష్ సేవలను పట్టణవాసులు కొనియాడుతున్నారు.ఆపదలో ఉన్న వారికి సైతం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో లితీష్ తన సొంత నిధులు వెచ్చించి ఆర్థిక సాయం అందజే స్తున్నారు.మైలవరం గ్రామంలోని గౌడ సామాజిక వర్గానికి చెందిన మట్టా నాగేశ్వరావు అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతిచెందారు.స్థానిక పార్టీ శ్రేణుల ద్వారా సమాచారం అందుకున్న లితీష్ వెంటనే నాగేశ్వరావు మృతదేహా న్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన సొంత నిధుల నుంచి రూ.5000 లు ఆర్థిక సాయం అందించారు. కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండ గా ఉంటుందని భరోసాని ఇచ్చారు. లితీష్ వెంట దూరు బాలకృష్ణ, జల్లి కృష్ణ,బుడుపుటి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి ఐ పద్మారాణి ఆకస్మిక తనిఖీ



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 8 (వార్తాప్రభ) :** రేమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గుడివాడ విద్యాశాఖ అధికారిని ఐ పద్మారాణి ఆకస్యంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుల మరియు విద్యార్థులహాజరు ను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు. చిన్నప్పుడు నుంచి పాఠ్యపుస్తకాలను బాగా అవగాహన చేసుకుని మంచి మార్కులు సాధించాలని, మంచి విద్యార్థులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, సమయపాలన,అవసరమని విద్యార్థులకు సూచించారుకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ లూథర్ పాల్, ఎంఈఓ1 బాబులపాడు శ్రీ రాం బాల్ సింగ్, ఉపాధ్యాయులు కార్పొరేట్ భాస్కరరావు వెలమర్తి రవిబాబు, పరస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన అధిక ధరలు, ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజాపోరు..




**తిరువూరు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** పెరిగిన అధిక ధరలు, ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజాపోరు నవంబర్ 8 నుండి ప్రచారం 14 వ తేదీన ప్రభుత్వ కార్యాలయం వద్ద ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది. దానిలో భాగంగా తిరువూరు పట్టణంలో సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జంట థియేటర్ సెంటర్ బిల్డింగ్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు ,కార్మికుల సమస్యలు ,రైతులు ,కౌలు రైతులు సమస్యలపై ప్రజా పోరు వేసిన కరపత్రాలను పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన గ్రూప్ మీటింగ్ లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మేకల. నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కూరగాయలు, నిత్యావసర వస్తువులు వంట నూనె ధరలు ఆకాశాన్నంటుతున్నాయని దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ భారాల బాదుడు తప్పలేదని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 17 వేల కోట్లు ప్రజలపై భారం అవుతుందని అంతేకాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కరించలేదని, కార్మిక సమస్యలు పట్టించుకోవటం లేదని, రోడ్లపై గుంతలు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని అదేవిధంగా ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.




డొక్కా సీతమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వహకురాలు," జనసేన" విజయకుమారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను , జనసేన పార్టీ కార్యదర్శి విజయవాడ తూర్పు మరియు పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు , సెంట్రల్ నియోజకవర్గ సమన్వకర్త బొలిశెట్టి వంశీ, సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ జనసేన శ్రీ బాడిద శంకర్ లు పాల్గొన్నా చిత్రం

**–విజయవాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :**

# సింగరేణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , ఏరియా ఉపాధ్యక్షులు రజాక్




**సత్తుపల్లి, నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కిష్టారం ఓసి ప్రాంగణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసి ఉద్యోగులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ చేసి సింగరేణి ఉద్యోగులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ గా రాజకీయ ప్రస్థానం మొదలై 2006 లో జడ్పిటిసి గా , 2007 లో ఎమ్మెల్సీ గా , 2009 లో ఎమ్మెల్యే గా , 2018 లో ఎంపీ గా , 2021 కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు అప్పగించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క , రాష్ట్ర సమాచార , రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాఘమై దాయానంద్ మరియు కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థలో ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 % ఉద్యోగాలు ఇప్పించే విధంగా యాజమాన్యం నుంచి సర్కులర్ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో నూతనంగా 441 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారని , మార్చి నెల నుండి ఇప్పటివరకు సుమారుగా 786 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందజేశారని తెలియజేశారు. సంస్థ సీ అండ్ ఎం.డి ఆదేశాల మేరకు సుమారు 2000 మందిని ఎక్స్టర్నల్ , ఇంటర్నల్ , ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకుల వయసు పెంపు విషయంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 35 నుండి 40 వరకు వయోపరిమితి పెంపు కు సహకరించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగులకు ఉచిత ప్రమాద బీమా 1 ఒక కోటి రూపాయల వరకు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహా సహకారాలతో సింగరేణి సంస్థ ఒప్పందం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి సంస్థలు గదా ఆర్థిక సంవత్సరం నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులకు గాను గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల సహాయ సహకారాలతో 70.02 ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు దసరా కానుకగా 33 % ప్రాఫిట్ బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు తీసుకున్నారు అని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు దసరా కానుకగా ప్రకటించి సుమారు 30 వేల కుటుంబాల్లో ఆనంద ఉత్సాహాన్ని కలగజేశారని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం సింగరేణిలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మందమర్రి , రామగుండంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.స్థానికంగా ఉన్న సమస్యలపై మాట్లాడుతూ కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో కంపెనీ మిషనరీని ప్రవేశపెట్టి , కంపెనీ మిషనరీ తో మాత్రమే బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ లను కలిసి ఉద్యోగుల పల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , నాగ ప్రకాష్ , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి ) ఎండి.అశ్వక్ , డి.శ్రీనివాస్ , పోశం శ్రీనివాస్ , కలవల శ్రీనివాస్ , ఎండి.అఫ్రోజ్ , కాప హేమంత్ , అవునూరు రాజేశ్వరరావు , రాంసాగర్ , బాలయోగి , నరసింహారాజు , సిహెచ్ శ్రీధర్ , గడల రాజశేఖర్ , అక్బర్ పాషా , ఎం.రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , నజీర్ , జి.శ్రీనివాస్ , మోగిని అన్వర్ , జే.బద్రు , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , ఎదునూరి హరి , కార్తీక్ , భవాని భ్రమరాంబ , ఏం.పిచ్చయ్య , సర్వే నరేష్ , కమల్ పాషా , కొంగ కొమురయ్య , నరసింహ , స్వామి , బాజీ సాహెబ్ మరియు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# నాటు సారాయిని స్వాదిన పరచుకొని కేసు నమోదు



**నూజివీడు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు జరిపిన దాడులలో నూజివీడు మండలం, నూజివీడు పట్టణం లోని అజరయ్య పేట కు చెందిన కాళహస్తి. సుధ భర్త. విజయ రాజ మౌళి అను ఆమెను అరెస్ట్ చేసి 05లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకొని కేసు నమోదు చేసి సదరు ముద్దాయి ని కోర్టు కు తరలించినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య హెచ్చరించినారు. నూజివీడు ముసునూరు ఆగిరిపల్లి చాట్రాయి మండలంలోని మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి మనిషికి (3)మూడు మద్యం బాటిల్ మించి ఇవ్వకూడదని అదేవిధంగా 21 సంవత్సరం లోపు వారికి మద్యం విక్రయించకూడదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే మద్యం విక్రయించాలని సూచించారు. మద్యం దుకాణదారులు బెల్ట్ షాపులకు మద్యంను సరఫరా చేస్తే సహించేది లేదని, బెల్ట్ షాపులకు అనుమతులు లేవని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటిని నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించినారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 9440902462కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గారు తెలియ చేసినారు

# స్యూర్య భగవానుడికి బీహారీలు ప్రత్యేక పూజలు..

● పున్నమి ఘట్ లో ఘనంగా చాట్ పూజా..

● లోక కళ్యాణం కోసం రెండు రోజులు కుటుంబసమేతంగా పూజలు..





**విజయవాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ప్రజలందరూ, సుఖ సంతోషాలతో,సిరిసంపదలతో తుల తుగాలని, అందరిజీవితాల్లో వెలుగులు నిండాలని అకాంక్షిస్తూ స్యూర్య భగవానుడికి కృష్ణమ్మ నదీ తీరాన గల పున్నమి ఘాట్ లో బీహారీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం 6వ రోజున స్యూర్య భగవానుడికి పూజలు చేయటం అనవాయిగా వస్తుందని,ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతూ ఈ పూజలు చేస్తామని తెలిపారు,పూజలు చేసేందుకు గుంటూరు,కృష్ణా,ఏలూరు, ఎన్టీఆర్ తదితర జిల్లాల నుండి బీహారీలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కార్తీకమాసం 5,6రోజుల్లో ప్రతిఒక్కరు వారి వారి ఇళ్ళల్లో పూజలు చేసుకుంటారు,కార్తీక మాసం 7,8రోజుల్లో నదిలో ఈ పూజలు అత్యంత పవిత్రంగా నిర్వహిస్తారు,ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పంచానంద్ షా,ఉదయ్ షా,పంకజ్ చౌహాన్,గుప్తా జీ,భావేష్ పాఠక్,రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# సిసిఐ ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ప్రత్తి రైతులు వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన సీసీఐ కేంద్రం ద్వారా అమ్మకాలు జరుపుకోవాలని స్థానిక స్వాతంత్రలు. తంగిరాల సౌమ్య కోరారు. శుక్రవారం నాడు స్థానిక వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సీసీఐ ప్రతి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సౌమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉన్న నరసింహారావు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తొర్లికొండ సీతారామయ్య, జిల్లా అగ్రికల్చరల్ మార్కెటింగ్ అధికారి మంగమ్మ,మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ఏ వెంకటేశ్వరరావు, సిసిఐ ప్రతినిధి బాల నరసింహ నాయక్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్,పట్టణ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఏచూరి రాము,కాసర్ల లక్ష్మీనారాయణ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆటో డ్రైవర్ లకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి..





**సత్తుపల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాల ఆటో డ్రైవర్ కార్మికులకు సుమారు 2500 మందికి నిత్యావసర సరుకులు పంపిణి చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ ... కల్లూరు మ్యాంగో మార్కెట్ నుండి కల్లూరు మార్కెట్ యార్డ్ ప్రాంగణం వరకు కల్లూరు పట్టణం, కల్లూరు మండలం , పెనుబల్లి మండలం, తల్లాడ మండలం ఆటో డ్రైవర్ ల కార్మికులు తో మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, NSUI నాయకులు తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కల్లూరు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి రేవంత్ రెడ్డి పుట్టినరోజు" కేక్ " కట్ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ... అనంతరం సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం వారు సుమారు 1500 మంది ఆటో డ్రైవర్ కార్మికులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా " నిత్యావసర సరుకులు " అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ.యం.సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు పట్టణ, కల్లూరు మండలం, తల్లాడ మండలం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ఆటో కార్మిక సోదరులు పాల్గొన్నారు..

# తల్లుకు, కిషోరి బాలికలకు అవగాహన సదస్సు..



**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ పరిధిలోని 13వ వార్డ్ – 1 అంగన్‌వాడి సెంటర్ నందు "మాతృత్వం ఒక వరం – దత్తత దానికి మరో మార్గం" మరియు "కిషోరి వికాసం" అనే కార్యక్రమం పై ఏరియాలోని తల్లులకు, కిషోరి బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ పద్మావతి, సూపర్‌వైజర్ జ్యోతి, జయంతి, చైల్ హెల్ప్ లైన్ సూర్య, డిసిపియు సిబ్బంది ప్రశాంతి, స్వరాజ్యం మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తనిఖీలు..





**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావు లు తనిఖీలు నిర్వహించారు. ఉదయం నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్, ఏలూరు రోడ్డు, కోతిబొమ్మసెంటర్, బంటుమిల్లిరోడ్, విజయ–వాడరోడ్ ,బైపాస్ రోడ్, ఆర్.టి.సి బస్టాండ్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు మరియు శ్రీనివాస సెంటర్ మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్త చెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగినది. 18వ వార్డు, బస్టాండ్ ఏరియా లోని పబ్లిక్ టాయిలెట్స్ ను తనిఖీ చేయడం జరిగినది మరియు యూరినల్స్ కు ఎటువంటి రుసుము వసూలు చేయకూడదని అక్కడ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. మధ్యాహ్నం 25 మరియు 33వ వార్డుల నందు గ్యాంగ్ వర్క్ ఏర్పాటుచేసి డ్రైన్స్ క్లీనింగ్, పిచ్చిమొక్కలు, కాలువ పోగులను.. ఏపీ టిడ్కో మరియు బందుల దొడ్డి నందు గ్యాంగ్ వర్క్ ను ఏర్పాటు చేసి గార్బేజ్ ను తొలగించారు. పైన పేర్కొన్న ఏరియాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ,వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ శానిటరీ మేస్త్రీలు, శానిటరీ సూపర్వైజర్లు కూడా పాల్గొన్నారు.

# పంట కాలువలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..



**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** పెదపారుపూడి మండలం వానపాముల గ్రామం వద్ద పంట కాలువలోకి ఆర్టీసీ బస్సు దూసుకు వెళ్లింది.. గుడివాడ బస్టాండ్ నుండి విజయవాడ బయలుదేరిన కాసేపటికి ఈ ప్రమాదం జరిగింది. వానపాముల వద్ద బస్ స్టీరింగ్ కంట్రోల్ తప్పడంతో పంట బోదిలోకి దూసుకు వెళ్లడం జరిగింది. రోడ్డు గతుకులమయం కావడంతో బస్సు కంట్రోల్ తప్పినట్లు డ్రైవర్ అధికారులకు వెల్లడించాడు. ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో 20 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది.. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా.. అదృష్టవశాత్తు ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఘటన స్థలం వద్దకు బయలుదేరిన ఆర్టీసీ అధికారులు ప్రయాణికులను వేరే బస్సు ద్వారా తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న పెదపారుపూడి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

# కార్మికుడికి రూ.10వేల ఆర్థిక సాయం..



**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక ఆటోనగర్ రెండవ రోడ్డులో కె శ్రీను మేస్త్రి షెడ్డులో తమ్మిశెట్టి నరసింహారావు అనే కార్మికుడు కంటైనర్ వర్క్ చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు హ్యాండ్ కట్టర్ తన కాలుకు తగిలి పెద్ద గాయమైనది.. కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) గుడివాడ ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆ.. కార్మికుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎండి రషీద్ బేగ్, ఎస్.ఎం మొహిద్దిన్ భాష, రెడ్డి నాగరాజు, మత్తి ఉపేంద్ర, వడ్లాని గాంధీ, అన్నమనేడి వెంకటరమణ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో సదుపాయాలు పరిశీలన



**తిరువూరు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆకుల దుర్గాప్రసాద్ పరిశీలించారు. పారిశుధ్యం, మందుల లభ్యత తదితర అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి, హాస్పిటల్ కి వచ్చే పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దుర్గాప్రసాద్ సూచించారు.

# ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సత్తుపల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి జే.వి.ఆర్ ఓసి లో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శులు బట్టి విక్రమార్క తీగల క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతోసింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారాలతో , కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందే నిరుద్యోగ యువకులకు 35 నుండి 40 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచడం , ఉద్యోగుల లాభాల వాటా, కారుణ్య నియామకాలు , నూతన ఉద్యోగాలు , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం , ఉద్యోగులకు కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా , కాంట్రాక్ట్ ఉద్యోగులకు దసరా కానుకగా 5000 ఇప్పించడం , సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కులను సాధించే విషయంలో ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణిలో నూతన బొగ్గు బావులు సాధించే దిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు కోటి , సురేష్ , ఐ.వి.రెడ్డి , నాయకులు రత్నాకర్ , రామస్వామి , రాము , మురళీకృష్ణ , నరేందర్ , ఆజాద్ , సత్యనారాయణ , కిషన్ రావు , కుమార్ , రమేష్ , ఆవుల శీను , రాజారాం , చల్ల శీను రవిశంకర్ , పొట్టి కిరణ్ , రఫీ , రాజు , రవి బాబు , మాటేటి శ్రీనివాస్ ,రమేష్ , ఏ.వి రావు , అనిల్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు డి.ఎల్.ఆర్ కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# పెదపారుపూడిలో కలెక్టర్ డీకే బాలాజీ పర్యటన..

- జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ..
- పీ హెచ్ సి సందర్శన, వైద్య సేవల గురించి ఆరా..
- తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ, ఫైళ్ళ రాండమ్ చెక్..





**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం పెదపారుపూడి తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీల పరిష్కారం వాటికి ఇచ్చిన ఎండార్స్మెంట్లు కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలకు సంబంధించి ఇళ్ళ స్థలాల పంపిణీ సంబంధించిన ఫైళ్ళు, ఆర్ఓఆర్ రిజెక్షన్స్, మ్యుటేషన్స్ ఫైళ్ళు ర్యాండం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫైళ్ళ నిర్వహణ సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు పరిష్కారం పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆ విషయం అర్జీదారులకు తెలియజేయాలని తాసిల్దార్ రంగారావుకి సూచించారు.

**జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన కలెక్టర్ :** అనంతరం కలెక్టర్ పెదపారుపూడిలో జిల్లా పరిషత్ హై స్కూల్ సందర్శించి, మధ్యాహ్న భోజనం అమలు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూసి, విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ డిస్ప్లే పరిశీలించారు శుక్రవారం మెనూ ప్రకారం అన్నం ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు అందించారా లేదా పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మెనూలో ఏ ఏ ఆహార పదార్థాలలో విద్యార్థులకు బాగా ఇష్టమో విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం రుచిగా శుచిగా విద్యార్థులకు అందించాలని ఎంఈఓ సురేష్, పాఠశాల హెచ్ఎం ఎం భవాని లకు సూచించారు.

**పి హెచ్ సి తనిఖీ చేసిన కలెక్టర్.. :** అనంతరం జిల్లా కలెక్టర్ పెదపారుపూడి పిహెచ్సీ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు ఆసుపత్రిలో ఆసుపత్రి ప్రసవాలు గురించిన రికార్డులు టిబి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు వాటి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉన్న మందులు గురించి ఆరా తీసి పరిశీలించారు పాము కాటు మందు యాంటీవీనం, కుక్క కాటు మందు యాంటీ రాబిస్ మందులు అందుబాటులో ఉన్నాయా లేదా స్వయంగా పరిశీలించారు. రోగులకు వైద్య పరీక్షలు సంబంధించిన రికార్డులు పరిశీలించి లేబరేటరీ తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ డి. సాగరిక ఆసుపత్రిలో ఓ పి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ కు వివరించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, పెదపారుపూడి ఎంపీడీవో సీతా మహాలక్ష్మి కలెక్టర్ వెంట ఉన్నారు..

# డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ లబ్ధిదారుల కొరకు పోస్ట్ ఆఫీస్ లో ప్రత్యేకమైన సేవలు..

**గుడివాడ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పోస్టల్ శాఖ సంయుక్తంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో డబ్బు జమ చేయుట కొరకు (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అనుసంధానించబడి క్రొత్త ఖాతాలను తెరుచుటకు ప్రత్యేకమైన క్యాంపులను నిర్వహించుచున్నదని,. పోస్టల్ శాఖ ఈనెల అనగా నవంబర్ 15వ తారీకు వరకు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కొరకు గ్రామ మరియు వార్డు సచివాలయం స్థాయిలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా లబ్ధిదారులకు నూతన ఖాతాలను తెరచుట మరియు పాత ఖాతాలను పునరుద్ధరించుట జరుగునని, 18 సంవత్సరాలు దాటిన లబ్ధిదారులు అర్హులని ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని గుడివాడ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ చల్లా అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే మరిన్ని వివరాలకు వారికి సమీపంలోని పోస్ట్ ఆఫీస్ లలో సంప్రదించవచ్చునని తెలియ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కృత్తివెన్ను ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** జాతీయ రహదారిపై కృత్తివెన్ను సమీపంలో శుక్రవారం ఉదయం అర్జెంపూడి శ్రీనివాసరావు లక్ష్మీపురం నుంచి బంటుమిల్లి వైపు అత్యంత వేగంతో దూసుకుపోతున్న ఒక లారీ ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. ఇతని స్వగ్రామం సీతనపల్లి. తండ్రి అర్జెంపూడి. మహంకాళ్ రావు శ్రీనివాసరావు తన స్వగ్రా మమైన సీతనపల్లి నుండి బంటుమిల్లి వైపునకు పని నిమిత్తం నడిచి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకుని అతను మరణించిన సమాచారాన్ని కుటుంబీకులకు తెలియపరచి, పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మితిమీరిన వేగంతో లారీని నడిపి శ్రీనివాసరావు మృతికి కారణమైన సదరు లారీని సీసీ కెమెరాల ద్వారా ట్రేస్ చేయడం జరిగిందని, తదుపరి ఆ లారీని కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేయడం జరిగిందని, సదరు డ్రైవర్ పై కేసు నమోదు చేసి అదుపులో తీసుకున్నట్లు ఎస్సై ఏ పైడి బాబు తెలిపారు.

# జే.వి.ఆర్ - సి.హెచ్.పి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి జే.వి.ఆర్ – సి.హెచ్.పి లో ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మే–రకు ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారాలతో , ఉద్యోగుల లాభాల వాటా, కారుణ్య నియామకాలు , నూతన ఉద్యోగాలు , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం , ఉద్యోగులకు కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా , సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం లాంటివి జరిగిందని తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణిలో నూతన బొగ్గు బావులు సాధించే దిశగా ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జనగాం శ్రీనివాస్ , ఎన్వి కృష్ణారెడ్డి , రామకృష్ణ , చంద్రశేఖర్ , రమేష్ , కళ్యాణ్ , ప్రవీణ్ , తిరుపతి , మోహన్లాల్ , కోరి , దుర్గాప్రసాద్ , విజయరాజు , రవీందర్ , కళ్యాణ్ , రామ్ చందర్ , రమేష్ , నాగయ్య , వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ , నవీన్ , గోపి , ప్రభాకర్ , నగేష్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , డి.ఎల్.ఆర్ కార్మిక సోదరులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# జలక్రీడల శిక్షణా కేంద్రం నిర్మాణానికి నిధులు మంజూరు - ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,నవంబర్ 8 (వార్తాప్రభ) :** నాగాయలంకలో అసంపూర్తిగా ఉన్న జల క్రీడల శిక్షణ కేంద్రం భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.రెండు కోట్లు నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో నాగాయలంకకు జల క్రీడల కేంద్రం మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న భవనాలను అసంపూర్తిగా వదిలేయడం జరిగిందన్నారు. తిరిగి ఆ భవనాలు పూర్తి చేయడానికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు నుండి రెండు కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డీకే బాలాజీ నాగాయలంక వాటర్ స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.రెండు కోట్లు మంజూరు చేస్తూ అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఆర్డర్స్ ఇచ్చారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో నాగాయలంక జల క్రీడల కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి జల క్రీడల శిక్షణపై దృష్టి పెట్టారన్నారు. నాగాయలంక కృష్ణానది తీరంలోని బ్యాక్ వాటర్ జల క్రీడలకు, పడవ పోటీలకు అనువుగా ఉన్న నేపథ్యంలో తాము నాగాయలంకలో నిర్వహించిన పడవ పోటీలు విజయవంతం అయ్యాయన్నారు. తాము నిర్వహించిన కార్యక్రమాల స్ఫూర్తితో నాగాయలంక మండలానికి చెందిన ఇద్దరు మత్స్యకార బాలికలు జల క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ స్థాయి పతకాలు సాధించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన జల క్రీడల శిక్షణ భవనాలను వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు అసంపూర్తిగా వదిలేసిందన్నారు. కృష్ణానది బ్యాక్ వాటర్ సౌకర్యం కలిగి జల క్రీడలకు అత్యంత అనువుగా ఉన్న నాగాయలంకలో జల క్రీడల శిక్షణ కేంద్రం ఏర్పాటు ద్వారా కలిగే పర్యాటక, క్రీడా రంగాల అభివృద్ధికి తిరిగి కృషి చేస్తున్నామని తెలిపారు.

# బస్సు సర్వీసులు లేవని ఇబ్బంది పడాల్సిన పని లేదని - డిఐఇవో సి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి(డిఐఇవో) సి.ఎస్.ఎస్.ఎన్.రెడ్డి



**మైలవరం,నవంబర్ 8 (వార్తాప్రభ) :** ఇతర గ్రామాల నుంచి కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఎవరూ కూడా బస్సు సర్వీసులు లేవని ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ఎన్టీఆర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అన్నారు.మైలవరం పట్టణం లోని వేములూరు వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఆయన శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా డిఐఇవో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. గ్రామల నుంచి కళాశాలకు వచ్చి వెళ్ళిందుకు ఎవరికైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావా లని అన్నారు.ఆర్ టి సి డిపో అధికారు లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.జిల్లాల విభజన వల్ల కొంతమేరకు బస్సు సర్వీసుల సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఎక్కడైతే బస్ సర్వీసుల సమస్య ఉందో ఆయా గ్రామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడానికి ఆర్టీసీ డిపో అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.

# ఆడపిల్లల జోలికొస్తే సహించేది లేదు - కృత్తివెన్ను ఎస్ ఐ



**కృత్తివెన్ను,నవంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం డి.ఎస్.పి అబ్దుల్ సుభాని మరియు పెడన సీఐ కే నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో శుక్రవారం సంగమూడి గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కల్పించారు. ఇతరులు ఎవరైనా చెడు ఉద్దేశంతో స్పర్శించినట్లయితే గట్టిగా అరవడం గాని, తల్లిదండ్రులకు చెప్పడం గాని, లేదా ఉపాధ్యాయులకు తెలియజేయడం గాని, చేయాలని కుదరకపోతే ఆ ప్రదేశం నుంచి వెంటనే సురక్షిత ప్రదేశానికి వెళ్లిపోవాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ రోడ్డును దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని, వీలైనంతవరకు ఎడమవైపునే ప్రయాణించాల్సిందిగా, సైకిల్ పై పాఠశాలకు వచ్చే విద్యార్థులు బహు జాగ్రత్తగా ఉండాల్సిందిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డును దాటాల్సిందిగా తగు సూచనలు చేశారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఏ ఒక్కరిని విడిచి పెట్టేది లేదని ఆ రీతిగా ఈవ్ టీజింగ్కు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆడపిల్లల జోలికి ఎవరైనా వస్తే సహించేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను పోలీసు సిబ్బంది మరియు జడ్పీహెచ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు



**విస్సన్నపేట,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక రెవెన్యూ( తిరువూరు ) డివిజనల్ అధికారిణి మాధురికి తమ ఆడపడుచుగా భావించి పసుపు కుంకుమల సారె అందించామని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలియజేశారు. నరసాపురం గ్రామంలో దేశంలోనే మూడవదిగా నిర్మించిన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయమునకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయాన్ని వీక్షించేందుకు రావాలని ఆహ్వానించామన్నారు.

# ఎంపీ కేశినేని( శివనాథ్ )చిన్ని సమక్షంలో పుట్టినరోజు సంబరాలు



**విస్సన్నపేట,నవంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి సీనియర్ నాయకులు ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) పుట్టినరోజు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని(చిన్ని) శివనాథ్ చేతుల మీదుగా జరిగింది. తొలుత కేకు కట్ చేసి దాబా శ్రీను కు ఎంపీ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి పెద్దలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ తరలింపు ను అడ్డుకున్న బీజేపీ నాయకులు



**గిద్దలూరు,నవంబర్ 8 (వార్తాప్రభ) :** నిన్న రాత్రి హనుమాన్ జంక్షన్ నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమ తరలింపు ను కంభం దగ్గర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పళ్ళెం శ్రీనివాసులు, నాగేంద్ర,బజ్జీల శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఎస్ నాయకులు బాదం కళ్యాణ్ మరియు హిందూ సంఘాల నాయకులు అడ్డుకొని బేస్తవారి పోలీస్ ల కు అప్పచెప్పడం జరిగింది.వాటిని కంభం మార్కెట్ యార్డ్ లో వాటికి ఆవాసం కల్పించ గా వాటిని పరిశీలించడం కోసం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,యువ నాయకులు కె కృష్ణ గోవులను అక్ర తరింపును అడ్డుకున్న బీజేపీ నాయకులను కలసి వారిని అభినందించి గోవు ల ను కాపాడడం ప్రతి హిందువు బాధ్యత గా భావించాలని కోరడం జరిగింది.అంతే కాకుండా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఇటువంటి అక్రమ తరలింపు లు జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ఈ అక్ర తరలుపుకు సహకరించిన వారిని గుర్తించి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188